epaper : tmedia.net.in
GSTIN-NO:36FDKPS1308P1ZX , Regd. No. 100/20
# టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
T MEDIA
మెయిన్ : శుక్రవారం సెప్టెంబర్/08/2023 - పేజీలు : 3

## ఆస్ట్రేలియాలో డిప్యూటీ మేయర్
### తెలంగాణ ఆడపడుచు



**టి మీడియా. సెప్టెంబర్ 7,హైదరాబాద్:** ఆస్ట్రేలియాలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో డిప్యూటీ మేయర్‌గా గెలిచిన తెలంగాణ బిడ్డ సంధ్యా రెడ్డి శాండీ రెడ్డి ని ఎన్నారై కోఆర్డీనేటర్ మహేష్ బిగాల అభినందించారు.ఇది తెలంగాణ ఆడపడుచుకు దక్కిన గౌరవం అని ప్రశంసించారు. సెప్టెంబర్ 5న జరిగిన సాధారణ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్ కరెన్ పెన్సబెన్ మేయర్‌గా ఎన్నికయ్యారని, కౌన్సిలర్‌గా గెలిచిన తెలంగాణ బిడ్డ సంధ్యా రెడ్డి శాండీ రెడ్డి డిప్యూటీ మేయర్‌గా ఎన్నికయ్యారని స్ట్రాత్‌ఫీల్డ్ కౌన్సిల్ ప్రకటించారు.ఉత్కంఠ భరితంగా జరిగిన పోరులో శాండీ కౌన్సిలర్‌గా గెలుపొంది డిప్యూటీ మేయర్‌గా ఎన్నికవడం సంతోషంగా ఉందన్నారు. కాగా, సంధ్యా రెడ్డి శాండీ రెడ్డి కి 2020 సంవత్సరానికి స్ట్రాత్‌ఫీల్డ్ సిటిజన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు లభించింది. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తున్న సంధ్యారెడ్డి రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాక్షించారు.

# పర్యావరణ మార్పుపై బైడెన్



## మోడీల ద్వైపాక్షిక చర్చలు : ఎన్ఎస్ఏ

**టి మీడియా, సెప్టెంబర్ 7,న్యూఢిల్లీ :** ప్రధాని మోడీ, అమెరికా అధ్యక్షుడు బైడెన్‌ల ద్వైపాక్షిక సమావేశంలో పర్యావరణ మార్పు ప్రధాన అజెండాగా ఉండనున్నట్లు వైట్‌హౌస్‌కి చెందిన సీనియర్ అధికారి ఒకరు గురువారం తెలిపారు. రష్యా -ఉక్రెయిన్ యుద్ధం అంశంతో పాటు ఆర్థిక భారత్‌కు వెళ్లనున్నట్లు జాతీయ భద్రతా మండలి (ఎన్ఎస్ఏ) వ్యూహాత్మక సమాచార సమన్వయ కర్త జాన్ కిర్బీ పేర్కొన్నారు. ద్వైపాక్షిక సమావేశంలో చర్చించే అంశాలపై ఆయన స్పందిస్తూ.. జి 20 సదస్సు ప్రధాన అజెండాతో పాటు ఆర్థిక సహకారం, బహుళపాక్షిక పెట్టుబడి అవకాశాలు గురించి చర్చ సహకారం, బహుళపాక్షిక అభివృద్ధి బ్యాంకు సంస్కరణలు అంశాలు ఉండనున్నట్లు వెల్లడించారు. జి 20 సదస్సు కోసం అమెరికా అధ్యక్షుడు బైడెన్ నేడు జరగవచ్చని భావిస్తున్నట్లు తెలిపారు. ఇండో -పసిఫిక్ భద్రత, ఆర్థిక మరియు దౌత్యపరమైన సవాళ్లు చర్చించే అంశాల్లో ఉండవచ్చని అన్నారు. అయితే ద్వైపాక్షిక సమావేశ సమయాన్ని భారత అధికారులు ఇంకా ధృవీకరించలేదని, శుక్రవారం జరగవచ్చని భావిస్తున్నట్లు అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సుల్లీవన్ తెలిపారు. శుక్రవారం ప్రధాని మోడీతో ద్వైపాక్షిక చర్చలు ఉండవచ్చని, శనివారం , ఆదివారం బైడెన్ జి20 సదస్సులో పాల్గొంటారని అన్నారు. జి20 పట్ల అమెరికా నిబద్ధత కలిగి ఉందని, ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలు సవాళ్లను ఎదుర్కొంటున్న సమయాల్లోనూ కలిసి పనిచేయగలవని ఈ జి20 సదస్సు చూపుతుందని ఎన్ఎస్ఏ పేర్కొంది.

# ఉదయనిధి వ్యాఖ్య సమర్థించిన ఎం.కె. స్టాలిన్



**టి మీడియా, సెప్టెంబర్ 7,చెన్నై :** "సనాతన ధర్మం"పై ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలను తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ గురువారం సమర్థించారు. ఏ మతాన్ని, మత విశ్వాసాలను దెబ్బతీసే ఉద్దేశం తన కుమారునికి లేదని అన్నారు. సనాతన ధర్మం పేరిట బోధించే అమానవీయ సూత్రాలు.. షెడ్యూల్డ్ కులాలు, తెగలు మరియు మహిళల పట్ల చూపుతున్న వివక్షను గురించి మాత్రమే ఉదయనిధి వ్యాఖ్యానించారని అన్నారు. కొంతమంది కులం పేరుతో వివక్షను ప్రచారం చేస్తున్నారని, ఇప్పటికీ ఆధ్యాత్మిక వేదికలపై మహిళలను కించపరుస్తున్నారని విమర్శించారు. ఈ అణచివేత సూత్రాలకు వ్యతిరేకంగా ఉదయనిధి వైఖరిని బిజెపి అనుకూల శక్తులు సహించలేకపోతున్నాయని, దీంతో ఆయన ప్రసంగంపై తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.మనం చంద్రునిపై చంద్రయాన్‌ను ప్రయోగించినప్పటికీ.. కొందరు సనాతన ధర్మం పేరుతో స్త్రీలపై అణచివేతను కొనసాగిస్తున్నారు. ఉదయనిధి ఇటువంటి అణచివేత భావజాలానికి వ్యతిరేకంగా మాత్రమే మాట్లాడారు. ఆ సిద్ధాంతాల పేరుతో నిర్వహించే ఆచారాల నిర్మూలనకు పిలుపునిచ్చారు" అని స్టాలిన్ అన్నారు. సనాతన వివక్ష పట్ల బిజెపికి పట్టింపు లేదని ఆయన అన్నారు. యుపికి చెందిన ఓ మత గురువు తన కుమారుడి తలపై రూ.10 కోట్ల బహుమతి ప్రకటించంపై ఆ రాష్ట్ర ప్రభుత్వాన్నినిలదీశారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అతనిపై చర్యలు తీసుకోకుండా .. తనకుమారునిపై కేసులు నమోదు చేసిందని మండిపడ్డారు. బిజెపి సోషల్ మీడియా విభాగం ఉత్తరాది రాష్ట్రాల్లో ఈ అబద్ధాలను విస్తృతంగా ప్రచారం చేస్తోందని.. ఉదయనిధి తమిళంలో కానీ ఇంగ్లీషులో కానీ "జాతి హత్య" అనే పదాన్ని వినియోగించలేదని, అయినప్పటికీ బిజెపి అబద్ధాలు ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్రమంత్రి మండలి సమావేశంలో ప్రధాని మోడీ మాట్లాడుతూ ఉదయనిధి వ్యాఖ్యలపై సరైన స్పందన అవసరమని పేర్కొడం నిరుత్సాహపరిచిందని స్టాలిన్ వ్యాఖ్యానించారు. ఏదైనా నివేదికను తెలుసుకునేని, ధృవీకరించుకోవడానికి ప్రధాన మంత్రికి అన్ని వెసులుబాట్లు ఉన్నాయని.. కానీ ఉదయనిధి గురించి తప్పుగా చేయబడుతున్న ప్రచారం గురించి ప్రధానికి తెలిసి మాట్లాడుతున్నారా..? తెలియక మాట్లాడుతున్నారా..? అంటూ స్టాలిన్ ప్రశ్నించారు. 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' అనేది రాజకీయ జిమ్మిక్కు అని ప్రతిపక్ష కూటమిలో విభేదాలు సఅష్టించేందుకే కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనను తెరపైకి తెచ్చిందని విమర్శించారు.

# ద్వేషాన్ని నిర్మూలించేంత వరకు

## జోడో యాత్ర చేపడతా : రాహుల్ గాంధీ



**టి మీడియా, సెప్టెంబర్ 7.న్యూఢిల్లీ :** ద్వేషాన్ని నిర్మూలించి, భారత్ ఐక్యంగా ఉండే వరకు జోడో యాత్ర చేపడతానని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 4,000 కి.మీ మేర రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర మొదటి వార్షికోత్సవం సందర్భంగా గురువారం రాహుల్ ప్రత్యేకంగా ఎక్స్ (ట్విటర్)లో ట్వీట్ చేశారు. గతేడాది ఇదే రోజున యాత్ర ప్రారంభించినట్లు తెలిపారు. " ప్రేమ, ఐక్యత వైపు భారత్ జోడోయాత్ర కోట్లాది అడుగులు రేపటి మెరుగైన దేశ భవిష్యత్ కోసం పునాదిగా మారాయి. ద్వేషాన్ని పూర్తిగా నిర్మూలించి, భారత దేశం ఏకం అయ్యే వరకు ఈ యాత్ర కొనసాగుతుంది. ఇది నా వాగ్దానం" అని హిందీలో ట్వీట్ చేశారు.భారత్ జోడో యాత్ర సమయంలో రాహుల్ గాంధీ 13 మీడియా సమావేశాలతో పాటు 12 బహిరంగ సమావేశాలు, వందకు పైగా కూడళ్లలో చిన్నపాటి సమావేశాలు నిర్వహించారు. ఈ యాత్రలో పలువురు రాజకీయ నేతలతో పాటు మాజీ ఆర్మీ అధికారులు, టివి, సినీనటులు పాల్గొన్నారు. నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి) నేతలు ఫరూక్ అబ్దుల్లా, ఒమర్ అబ్దుల్లాలు, పిడిపి నేత మెహబూబా ముఫ్తీ, శివసేన ( ఉద్ధవ్ థాకరే) కి చెందిన ఆదిత్యథాకరే, సంజరు రౌత్, ప్రియాంక చతుర్వేది, ఎన్‌సిపి నేతలు సుప్రియా సూలేలతో పాటు ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్, కమల్ హాసన్ తదితరులు రాహుల్‌తో పాటు జోడోయాత్రలో పాదం కలిపారు.



## భారత్ పేరు మార్పుపై స్పందించిన ఐరాస

**టి మీడియా, సెప్టెంబర్ 7.ఐరాస :** పేర్ల మార్పుకు సంబంధించి దేశాల నుండి అభ్యర్థనలు వస్తే.. ఐరాస వాటిని స్వీకరించి పరిగణనలోకి తీసుకుంటుందని ఉన్నతాధికారి ఒకరు గురువారం తెలిపారు. 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' పేరిట రాష్ట్రపతి నుండి ఆహ్వానాలు రావడంతో దేశం పేరు మార్పుపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే. దీంతో ఇండియా పేరు మార్పుకు సంబంధించిన ప్రశ్నపై ఐరాస స్పందించింది.ఉదాహరణకు గతేడాది టర్కీ తన దేశం పేరును తుర్కియేగా మార్పు చేసినట్లు ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ డిప్యూటీ ప్రతినిధి ఫర్హాన్ హక్ పేర్కొన్నారు. టర్కీ విషయంలో ప్రభుత్వం మాకు అందించిన అధికారిక అభ్యర్థనపై తాము స్పందించామని అన్నారు. అదే విధంగా ఒకవేళ భారత్ నుండి అభ్యర్థన వస్తే.. తాము పరిగణనలోకి తీసుకుంటామని అన్నారు.భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జి 20 విందుకు ఆహ్వానాలు పంపిన అనంతరం ఈ ఆందోళనలు చెలరేగాయి. ఆమె తన స్థానాన్ని 'భారత రాష్ట్రపతి' కి బదులు 'భారత అధ్యక్షురాలు' అని అభివర్ణించారు. బుధవారం జరిగిన క్యాబినెట్ మంత్రుల సమావేశంలో ప్రధాని ఇండియా భారత్ అంశంపై మాట్లాడవద్దని సూచనలిచ్చినట్లు సమాచారం.

### ముఖ్యమంత్రి కేసీఆర్‌తో...
# మేఘాలయ సీఎం సంగ్మా భేటీ



**టీ మీడియా, సెప్టెంబర్ 7, హైదరాబాద్ :** ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మేఘాలయ సీఎం కాన్రాడ్ కె సంగ్మా మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రగతి భవన్ చేరుకున్న సీఎం సంగ్మాను ముఖ్యమంత్రి కేసీఆర్ సాదరంగా ఆహ్వానించారు. అనంతరం తేనీటి విందు ఆతిథ్యం ఇచ్చారు. కాసేపు ఇరువురు సీఎంలు ఇష్టాగోష్ఠి నిర్వహించారు.సీఎం సంగ్మాను శాలువాతో సీఎం కేసీఆర్ సత్కరించి, మెమొంటో బహూకరించారు. అనంతరం తిరుగు ప్రయాణమైన మేఘాలయ సీఎంకు కేసీఆర్ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, మధుసూదనాచారి, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి, బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కె వంశీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.




# ఆలయంలోని దర్గాకు తాళం

## కోర్టుకు చేరిన వివాదం



**టీ మీడియా, సెప్టెంబర్ 7, కరీంనగర్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజన్న ఆలయ ఆవరణలోని దర్గాపై ఇరు వర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దర్గా నిర్వహణ విషయంలో రెండు వర్గాల మధ్య వివాదం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో విషయం పోలీసుల వరకు వెళ్లింది. దాంతో రంగంలోకి దిగిన పోలీసులు.. ఇరువర్గాలను చెదరగొట్టి దర్గాకు తాళం వేశారు. ఈ దర్గా వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో ఉంది. కానీ ఈ దర్గాను రెండు ముస్లిం వర్గాలు నిర్వహిస్తున్నాయి. అయితే ఈ దర్గాపై తమకు హక్కులు ఉన్నాయని, తమ తాతల కాలం నుంచి తాము నిర్వహిస్తున్నామని ఓ వర్గం చెబుతోంది. దీంతో ఈ దర్గాపై రెండు వర్గాల మధ్య కొన్నాళ్లుగా వివాదం నడుస్తోంది. దీనిపై ఓ వర్గం కోర్టును కూడా ఆశ్రయించింది. అయితే ఇటీవల దర్గా నిర్వహణ విషయంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరగడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. వేములవాడ లో రాజన్న దర్శనం చేసుకున్న తరువాత.. ఇక్కడ ఉండే దర్గాను దర్శించుకుంటారు భక్తులు.. అయితే.. దర్గా విషయంలో ముస్లింలు రెండు వర్గాలుగా ఏర్పడ్డాయి.. రెండేళ్ల కోకసారి దర్గా నిర్వహణ లో మార్పు ఉండాలి.. అలా.. మార్పు జరగక పోవడం తో ఇరువర్గాల నడుమ గొడవలు మొదలయ్యాయి. దీంతో.. రెండు వర్గాలు ఆలయం లోనే గొడవకు దిగారు. దర్గా విషయంలో రెండు వర్గాల మధ్య వాగ్వాదం జరగడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. రెండు గ్రూపులను బయటకు పంపించారు. అనంతరం దర్గాకు తాళం వేశారు. దర్గాపై హక్కులు ఉన్నవారు సరైన ఆధారాలు, పత్రాలతో రావాలని పోలీసులు తెలిపారు.అయితే, దర్గా విషయంలో రెండు వర్గాల వారు ఒక్కో సంవత్సరం నిర్వహణ కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుంది. కానీ, మరొక్క వర్గం అవకాశం ఇవ్వడం లేదు. ఈ క్రమం లో ఇంకో వర్గం వారు కోర్టు ను ఆశ్రయించారు. దీంతో తమకు కోర్టు అడర్ వచ్చిందని, మీరు వెళ్లిపోవాలని అన డంతో ఇరువురి మధ్య తీవ్ర వివాదం నెలకొంది. దీంతో రెండు వర్గాల వారు గొడవకు దిగారు. దీంతో పోలీసులు వివాదంలో జోక్యం చేసుకున్నారు. దీంతో రాజన్న భక్తులు ఆందోళనలోపడ్డారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఇరువురిని నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. ఇరు వర్గాల వారు పోలీసుల మాట వినకపోవడంతో దర్గాకు తాళం వేశారు. వివాదం కోర్టు లో వున్నదని దర్గా వైపు ఎవరు రావద్దని తెలిపారు. ఎవరయినా నిబంధనలు పాటించకపోతే కేసులు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించారు.

# రసవత్తరంగా మిర్యాలగూడ కాంగ్రెస్ ... అవకాశం ఎవరిని వరించేనో

## -బీజేపీ నేతల టచ్‌లో బీఎల్ఆర్

**టీ మీడియా, సెప్టెంబర్ 7,మిర్యాలగూడ :** రాష్ట్రంలో అధికారాన్ని దక్కించుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు చేస్తోంది. అభ్యర్థుల ఎంపికపై తీవ్ర కసరత్తు చేస్తోంది. అయితే ఇంతకాలం పార్టీలో పనిచేసిన నేతలు పార్టీ టికెట్ రాకపోతే ప్రత్యామ్నాయం వెతుకునే పనులో పడ్డారు. ఆ నియోజకవర్గంలో కాంగ్రెస్ నేత పార్టీ టికెట్ వస్తుందో రాదోనన్న అనుమానంతో ఉన్నారట. అందుకే ఆయన బీజేపీ వైపు చూస్తున్నారట. ఇంతకీ ఎవరా లీడర్? టికెట్‌పై ఆయనకి ఎందుకంత డౌట్?స్క్రీనింగ్ జరుగుతోంది. అభ్యర్థుల ప్రకటనకు ముహూర్తం దగ్గరపడుతోంది. దీంతో టికెట్ రేసులో ఉన్న కొందరు లీడర్లలో టెన్షన్ అంతకంతకీ పెరుగుతోంది. కాంగ్రెస్ టికెట్లకోసం నేతలు ఇప్పటికే పోటీలుపడి దరఖాస్తు చేసుకున్నారు. మిర్యాలగూడ టికెట్ కోసం జానారెడ్డి తనయుడు కుందూరు రఘువీర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్, పీసీసీ వికలాంగుల సెల్ చైర్మన్ ముత్తినేని వీరయ్యతో పాటు బీఎల్ఆర్‌గా అంతా పిలిచే మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి కూడా దరఖాస్తు చేసుకున్నారు. పార్టీ సీనియర్ లీడర్ వారసుడు రేసులో ఉండటంతో.. మిగిలిన వారిలో గుబులు మొదలైంది. ఒకప్పుడు కాంగ్రెస్పార్టీకి కంచుకోటలాంటి మిర్యాలగూడలో జానారెడ్డికి గట్టి పట్టుంది. అందుకే ఆయన కొడుకుని కాదని టికెట్ తమదాకా వస్తుందా అన్న అనుమానంతో ఉన్నారు మిగిలిన నేతలు.ఉమ్మడి జిల్లాలోని పార్టీ ఎంపీలు ఉత్తమ్, కోమటిరెడ్డిల మద్దతుతో టికెట్ ఆశిస్తున్నారట బీఎల్ఆర్. ఆయనొచ్చాకే మిర్యాలగూడలో పార్టీ బలపడిందన్న భావనతో ఉన్న ఎంపీలు.. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే భాస్కర్‌రావుకి బీఎల్ఆరే సరైన ప్రత్యర్థని భావిస్తున్నారట. కానీ నియోజకవర్గంలో బలమైన అనుచరగణం ఉన్న జానారెడ్డి.. బీఎల్ఆర్ ఆశలకు గండికొట్టేలా ఉన్నారు. కొడుకులిద్దరికీ టికెట్ల విషయంలో జానారెడ్డి పట్టుదలతో ఉండటంతో, కాంగ్రెస్ టికెట్ రాకపోతే ప్రత్యామ్నాయం చూసుకునే ఆలోచనలో ఉన్నారట



బీఎల్ఆర్. టికెట్ విషయం తేలాక బత్తుల లక్ష్మారెడ్డి బీజేపీ వైపు వెళ్లొచ్చన్న ప్రచారం బలంగా జరుగుతోంది.మిర్యాలగూడ నుంచి పోటీకి పట్టుదలతో ఉన్నారు జానారెడ్డి తనయుడు రఘువీర్ రెడ్డి. పీసీసీ చీఫ్ రేవంత్రెడ్డితో రఘువీర్‌కి సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఒకవేళ రఘువీర్‌కి టికెట్ ఇవ్వలేకపోతే.. ఆ స్థానాన్ని బీసీలకైనా ఇవ్వాలనే ఆలోచనతో ఉందట కాంగ్రెస్ అధిష్ఠానం. కొడుక్కి కుదరకపోతే రాజకీయ సమీకరణాలతో నల్గొండ పార్లమెంటు పరిధిలో మిర్యాలగూడ టికెట్ బీసీలకు ఇచ్చేలా చూసి.. బీఎల్ఆర్‌కి జానారెడ్డి చెక్ పెట్టే అవకాశం ఉందంటున్నారు. దీంతో ఎటుచూసినా టికెట్ కష్టమేనన్న అభిప్రాయానికొచ్చిన బీఎల్ఆర్.. ముందుజాగ్రత్తగా బీజేపీ నేతలతో టచ్‌లో ఉన్నారట. జానారెడ్డి మాటని కాదని బీఎల్ఆర్‌కి కాంగ్రెస్ టికెట్ దక్కుతుందా.. విషయం తేలాకే ఆయన బీజేపీలో చేరతారా అన్నదే మిర్యాలగూడలో ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది

# 15న మరో 9 మెడికల్ కాలేజీలు

## ప్రారంభించనున్న సీఎం కేసీఆర్

**టి మీడియా, సెప్టెంబర్ 7,హైదరాబాద్ :** ఈనెల 15న సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభించే 9 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో తరగతులు ప్రారంభం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్ రావు అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది ప్రారంభం అవుతున్న కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, జయశంకర్ భూపాలపల్లి, కుమ్రం భీం ఆసిఫాబాద్, నిర్మల్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, జనగాం మెడికల్ కాలేజీల్లో చేరే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు ఉండేలా చూడాలన్నారు.ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ కార్యాలయంలో గురువారం వైద్యారోగ్యశాఖ అధికారులతో మంత్రి హరీష్ రావు సమీక్ష నిర్వహించారు. సమీక్షలో ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ చైర్మన్ సుధాకర్ రావు, హెల్త్ సెక్రెటరీ రిజ్వి, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ రమేష్ రెడ్డి, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ జి శ్రీనివాసరావు, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్, కాళోజీ వర్సిటీ వీసీ కరుణాకర్ రెడ్డి, నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, ఇతర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించడంతోపాటు తెలంగాణ విద్యార్థులకు వైద్య



విద్యను చేరువ చేసేందుకు సీఎం కేసీఆర్ జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గతేడాది ఒకే వేదిక నుంచి సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఎనిమిది మెడికల్ కాలేజీల్లో తరగతులు ప్రారంభించినట్లుగా, ఈ ఈనెల 15న మరో 9 మెడికల్ కాలేజీల్లో తరగతులు ప్రారంభిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు.ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ అందుబాటులో ఉండి, అడ్మిషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. శుక్రవారం మరోసారి సమావేశమై ఏర్పాట్లు పర్యవేక్షించాలని కాళోజీ వర్సిటీ వీసీ, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ని మంత్రి ఆదేశించారు. అన్ని మెడికల్ కళాశాలల ప్రిన్సిపాల్‌లు సమావేశం ఏర్పాటు చేసుకొని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని చెప్పారుతెలంగాణ ఏర్పాటుకు ముందు రాష్ట్రంలో కేవలం 5 మెడికల్ కాలేజీలు ఉంటే, అందులో మూడు ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు ముందే ఉన్నాయన్నారు. తాజాగా ప్రారంభించే 9 మెడికల్ కాలేజీలు కలుపుకొని ప్రభుత్వ మెడికల్ కాలేజీల సంఖ్య 26 కు చేరుతుందని చెప్పారు. కొత్తగా 900 మెడికల్ సీట్లు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. 2014లో 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ద్వారా 850 ఎంబీబీఎస్ సీట్లు మాత్రమే అందుబాటులో ఉంటే, ప్రస్తుతం 3915 సీట్లు ఉన్నాయన్నారు.



# కాంగ్రెస్‌లో భారీ చేరికల ప్లాన్

## సెప్టెంబర్17 ముహూర్తం

**టి మీడియా, సెప్టెంబర్ 7,హైదరాబాద్ :** రండి బాబూ రండి, వెంటనే వచ్చి మీ సీటు రిజర్వ్ చేసుకోండి.. అంటూ ఇతర పార్టీల్లోని నేతలకు వల విసురుతోంది కాంగ్రెస్. ఇప్పటికే బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించడం, మరోవైపు బీజేపీ కసరత్తు చేస్తుండటంతో.. రెండు పార్టీల నేతలపై ఫోకస్ పెట్టారు హస్తం నేతలు. వచ్చే ఎన్నికల్లో గెలవడం తథ్యం అనే ప్రకటన చేస్తూ బీఆర్ఎస్, బీజేపీలో అసమ్మతులకు, అసంతృప్తులకు గాలం వేస్తోంది. ఇప్పటికే చాలామందిని గ్రిప్ లోకి తెచ్చుకున్న కాంగ్రెస్.. రాష్ట్ర రాజకీయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా భారీ చేరికల కార్యక్రమానికి ముహూర్తం ఫిక్స్ చేసింది. ఇంతకీ కాంగ్రెస్ లో చేరుతున్నది ఎవరు? ముహూర్తం ఎప్పుడు?ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో కాంగ్రెస్ జోరు పెంచుతోంది. కొత్త నేతల చేరికపై వేగంగా పావులు కదుపుతోంది. ఈ నెల 16న హైదరాబాద్ లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాలు జరగనున్నందున చేరికలన్నీ ఒకేసారి చేపట్టి ఎన్నికల ముఖచిత్రాన్నే మార్చేయాలని ప్లాన్ చేస్తోంది హస్తం పార్టీ. అగ్రనేత సోనియా గాంధీ హైదరాబాద్ వస్తున్నారు. 17న భారీ బహిరంగ సభకు ప్లాన్ చేస్తున్న కాంగ్రెస్.. సోనియాతో పాటు ప్రముఖ నాయకులందరి సమక్షంలో బీఆర్ఎస్, బీజేపీలో ఉన్న ఎమ్మెల్యేలు, మాజీమంత్రులు, మాజీ ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకునేలా అడుగులు వేస్తోంది.కొంతకాలంగా కాంగ్రెస్ నూతనోత్సాహంతో పని చేస్తోంది. అనూహ్యంగా పుంజుకుని ప్రధాన పోటీదారుగా అవతరించిన హస్తం పార్టీలో చేరేందుకు సీనియర్ నేతలు ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా అధికార బీఆర్ఎస్ లో టికెట్లు దక్కని నేతలు తీవ్ర అసంతృప్తితో కాంగ్రెస్ పంచన చేరేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు. ఇలా బీఆర్ఎస్ బలైమైన నేతలే టచ్ లోకి రావడంతో వారితో సంప్రదింపులు జరిపిన పార్టీ సోనియా సమక్షంలో పార్టీలో చేరేలా స్కెచ్ వేస్తోంది.

**జూబ్లీహిల్స్ టిక్కెట్ కోసం అజరుద్దీన్ గట్టి ప్రయత్నాలు**

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరే వారిలో సిట్టింగ్ ఎమ్మెల్యేలలో మైనంపల్లి హన్మంతరావు, రేఖా నాయక్ ల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. మల్కాజ్ గిరి బీఆర్ఎస్ సీటు దక్కించుకున్న హన్మంతరావు మంత్రి హరీశ్ రావుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో గులాబీ పార్టీ నుంచి బయటకు రావాల్సిన పరిస్థితి తెచ్చుకున్నారు. ఇక ఖానాపూర్ సిట్టింగ్ ఎమ్మెల్యే రేఖా నాయక్ ను తప్పించి ఆమె స్థానంలో మరొకరికి టికెట్ ఇచ్చింది బీఆర్ఎస్. దాంతో రేఖా నాయక్ భర్త శ్యామ్ నాయక్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. తన పదవీ కాలం పూర్తయ్యాకే కాంగ్రెస్ లో చేరతానని చెబుతున్న రేఖా నాయక్.. సోనియా గాంధీ సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకునేలా ప్లాన్ చేస్తోంది కాంగ్రెస్.

ఈ ఇద్దరి రూట్ లోనే బీఆర్ఎస్ లో మరో ప్రముక అసంతృప్త నేత తుమ్మల నాగేశ్వరరావు కూడా సోనియా సమక్షంలోనే కాంగ్రెస్ లో చేరనున్నారు. పాలేరు బీఆర్ఎస్ టికెట్ దక్కపోవడంతో తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు తుమ్మల. ఇప్పటికే తుమ్మలతో కాంగ్రెస్ ముఖ్య నాయకులు సంప్రదింపులు జరిపారు. ఇక, నల్లగొండ జిల్లాకు చెందిన వేముల వీరేశం కూడా హస్తం కండువా కప్పుకోవడానికి రెడీ అవుతున్నట్లు చెబుతున్నారు.మరోవైపు బీజేపీ నుంచి కూడా కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు ఉంటాయని ప్రచారం జరుగుతోంది. మాజీ ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పంచన చేరనున్నట్లు తెలుస్తోంది. ఏనుగు రవీందర్ రెడ్డి ఇంకా బీజేపీలో ఉండగా, యెన్నం శ్రీనివాస్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు వేసింది బీజేపీ.బీఆర్ఎస్, బీజేపీ సంబంధాలపై వ్యాఖ్యలు చేసిన యెన్నం.. కమలం పెద్దల ఆగ్రహానికి గురయ్యారు. ఈ విధంగా వ్యాఖ్యలు చేసిన జిట్టా బాలకృష్ణారెడ్డి సైతం బీజేపీకి దూరం అయ్యారు. ఈ ముగ్గురు నేతలతో కాంగ్రెస్ సంప్రదింపులు జరుపుతుండగా.. సోనియా సమక్షంలో చేరికకు రెడీ అయినట్లు చెబుతున్నారు.

మరోవైపు నిజామాబాద్ జిల్లాకు చెందిన సీనియర్ నేత, మాజీమంత్రి మండవ వెంకటేశ్వరరావు కూడా కాంగ్రెస్ లో చేరేందుకు ఆసక్తిగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం బీఆర్ఎస్ లో ఉన్న మండవ.. కొన్నాళ్లుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఇదే అదనుగా భావించిన కాంగ్రెస్ నాయకత్వం ఆయనుతోనూ చర్చించి ఈ నెల 17న కాంగ్రెస్ లో చేరేలా ప్లాన్ చేస్తోంది. మొత్తానికి ఈ నెల 17న రాష్ట్ర కాంగ్రెస్ కు కొత్త రూపు వచ్చేలా ప్రయత్నం చేస్తోంది హైకమాండ్.

# మహానంది ఆలయంలో ఉద్రిక్తత

## భక్తులు-ఆలయ సిబ్బంది మధ్య ఘర్షణ

**టి మీడియా, సెప్టెంబర్ 7,మహానంది (నంద్యాల) :** నంద్యాల జిల్లాలో ప్రముఖ శైవ క్షేత్రం అయిన మహానందిలో గురువారం ఉద్రిక్తత ఏర్పడింది. భక్తులు–ఆలయ సిబ్బంది మధ్య వాగ్వాదం పెరిగి పరస్పర దాడికి దారితీసింది. దర్శనానికి రూ.150 చెల్లించాలని ఆలయ సిబ్బంది –డబ్బులడగడమేంటి ? అని భక్తులు ఘర్షణకు దిగారు. చివరకు దర్శనం లేకుండానే భక్తులు వెనుదిరిగారు.

**అసలేం జరిగిందంటే ...**

అనంతపురం జిల్లా నర్రప్పల మండలానికి చెందిన ఓ కుటుంబానికి చెందిన యాత్రికులు శ్రీ కామేశ్వరక సహిత మహానంధీశ్వర స్వామి దర్శనం కోసం మహానందికి వచ్చారు. సాయంత్రం ఐదున్నర గంటల నుండి ఆరున్నర గంటల వరకు స్వామి అమ్మవార్లకు అష్టాదశ మహామంగళ హారతులు ఇస్తారు. ఈ సమయంలో సాధారణ భక్తుల దర్శనం ఆపుతారు. మహామంగళహారతులు దర్శించుకోవాలనే భక్తులకు ఒకొక్కరికి రూ.150 రుసుం నిర్ణయించారు. అయితే ఆ సమయంలో అనంతపురానికి చెందిన భక్తులు గుంపులుగా వచ్చారు. దర్శనానికి అనుమతి ఇవ్వాలని అడగగా ప్రత్యేక రుసుం చెల్లించి దర్శించుకోవాలని ఆలయ సిబ్బంది సూచించారు. దీంతో స్వామి, అమ్మవార్లను దర్శించుకోవాలంటే భక్తులు ఎందుకు డబ్బులు కట్టాలని నిలదీశారు. భక్తులు, ఆలయ సిబ్బంది మధ్య మాటామాటా పెరిగి ఒకరిపై ఒకరు దాడులకు తెగబడ్డారు. పరిస్థితి ఉద్రిక్తతంగా మారడంతో పోలీసులు రంగప్రవేశం చేసి పరిస్థితిని సద్దుమణిగించారు.



పరిస్థితి విషమించకుండా యాత్రికులందరిని స్థానిక మహానంది పోలీస్ స్టేషన్ తరలించి విచారించారు. దీంతో భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకోకుండానే వెనుదిరిగారు. ప్రస్తుతం ఈ గొడవపై విచారణ చేస్తున్నామని పోలీసులు చెప్పారు. మరోవైపు ఈ సమస్యకు పరిష్కారం చూపాలని భక్తులు కోరుతున్నారు. ప్రస్తుతం యాత్రికులందరూ మహానంది పోలీస్ స్టేషన్‌లో ఉన్నారు. అయితే వీరిని విచారించి బయటికి పంపిస్తామని పోలీసులు తెలిపారు.

**ఆదాయమే పరమావధిగా డబ్బులు వసూలు చేస్తున్నారు : భక్తులు**

దేవస్థానం ఆదాయమే పరమావధిగా భక్తుల నుంచి సేవల రూపంలో డబ్బులు వసూలు చేస్తూన్నారనే అరోపణలు భక్తుల నుంచి వినిపిస్తున్నాయి. ఉచిత దర్శనాల విషయంలో సరైన బోర్డులు లేకపోవడం, భక్తులు టిక్కెట్ రుసుం చెల్లించే వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడిందని కొందరు వాపోతున్నారు.

**ఉచిత దర్శనం కల్పించండి**

అధికారులు భక్తులకు సరైన సూచనలు, ఉచిత దర్శనం, క్యూలైన్లకు సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేయాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. భగవంతుడిని దర్శించుకోవడానికి కూడా డబ్బులను డిమాండ్ చేయడంపై పలువురు భక్తులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. భక్తులకు ఉచిత దర్శనం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

# అర్హులైన జర్నలిస్టుల అందరికీ ఇళ్లస్థలాలు

## - రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**టీ మీడియ, సెప్టెంబర్ 7, వనపర్తి బ్యూరో :** వనపర్తి బండారునగర్ లో గురువారం నిర్వహించిన జర్నలిస్ట్ మిత్రుల ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, హాజరైన మాట్లాడుతూ.. జర్నలిస్ట్ జీవితం ఉన్నతమైనది ప్రజాస్వామ్యంలో ప్రజాశక్తే అంతిమశక్తి.జర్నలిస్ట్ జీవితం ఉన్నతమైనది అందరికీ ఆదర్శంగా పనితీరు ఉండాలి. ప్రముఖ రాజకీయ నేతలు బాల్ థాకరే, ఎల్ కె అద్వానీలు జర్నలిస్ట్ లే జర్నలిస్ట్ లు రాసిన వార్తలతో ప్రభుత్వాలే కూలిపోయాయి. మారిన పరిస్థితుల నేపథ్యంలో ప్రజల దృక్పథం మారిపోయింది. తెలంగాణ ఏర్పాటును ఒకటి రెండు మినహా మీడియా అంతా వ్యతిరేకించింది. కానీ తెలంగాణ ఏర్పాటును అడ్డుకోలేక పోయాయి.అర్హులైన జర్నలిస్టులు అందరికీ ఇళ్లస్థలాలు త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి ఇంటి స్థలాల పత్రాలు అందజేస్తాం. స్వంత ఇల్లు ప్రతి ఒక్కరి జీవిత కల ఇంటి స్థలాలతో పాటు జర్నలిస్ట్ లకు భవిష్యత్ లో గృహలక్ష్మి పథకం కూడా వర్తింపజేస్తాం.నా పరిధిలో పరిష్కారం అయ్యే జర్నలిస్టుల సమస్యలు అన్నీ పరిష్కరిస్తాను.దానికి మించిన సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాను . ప్రజల కోసం పనిచేయడం నా విధి తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర ప్రశంసనీయం అన్నారు.ఈ నెల 16న పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం వెట్ రన్ కార్యక్రమానికి మీడియా మిత్రులు హాజరు కావాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్ , నియోజకవర్గ బీఆర్ఎస్ సమన్వయకర్త వంగూరు ప్రమోద్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, వనపర్తి రీజినల్ ట్రాన్స్ పోర్ట్ సభ్యులు ఆవుల రమేష్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు వనపర్తి జిల్లా వెల్డింగ్ అసోసియేషన్ తరపు నుండి వనపర్తి మంత్రి కార్యాలయంలో బీఆర్ఎస్ లో చేరిన 100 మంది కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. ఖిల్లా ఘనపూర్ మండల కేంద్రానికి చెందిన వాల్మీకి సంఘం అధ్యక్షులు నాగరాజు, ఉపాధ్యక్షులు బుచ్చన్న, కార్యదర్శి వెంకటయ్య, రజిత్, కుర్మయ్య కృష్ణయ్య, సూర్య నారాయణ, నగేష్, ఖాజా, రాజు, ఉత్తన్న, సురేష్, ఆంజనేయులు, కృష్ణయ్య, చిన్న ఆంజనేయులు గౌడ్, శరత్, రాములు, బల్ రెడ్డి శంకర్ తదితరులు... కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారు, కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య, బోయ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ధరలను నియంత్రించడంలో విఫలమైన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

## సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ

**టీ మీడియా, సెప్టెంబర్ 7, నడిగూడెం :** నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ విమర్శించారు. గురువారం మండల కేంద్రంలో సిపిఎం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా అధిక ధరలను అరికట్టాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యుల నడ్డి విరిసే విధంగా నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచుతూ సామాన్య, మధ్య తరగతి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ధ్వజమెత్తారు. పెంచిన నిత్యవసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. పెరిగిన వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ నిత్యవసర వస్తువులధరలను తగ్గించాలని అన్నారు. అధికారానికి రాకముందు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని దేశంలో అవినీతి, అక్రమాలు అరికడుతూ అవినీతి రహిత పాలన అందిస్తానని వాగ్దానం చేసిన మోడీ దేశ సంపద మొత్తం ఆదాని,అంబానికి దోచిపెడుతూ ప్రజలపై అనేక భారాలు మోపుతున్నాడని ఆరోపించారు.పసిపిల్లలు తాగే పాలు, పెరుగు చదువుకున్న విద్యార్థులపై పెన్నులు పుస్తకాలు, పెన్సి ల్, చాకు పీసులపై జీఎస్టి విధించి ధరల భారం మోపుతున్నాడని అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలు తెగ నమ్మేస్తూ వెనకబడిన తరగతులకు షెడ్యూల్ కులాల, షెడ్యూలు తెగలకు రిజర్వేషన్ లేకుండా ఉపాధికి దూరం చేస్తున్నాడని విమర్శించారు.కార్మిక హక్కులను కాలరాస్తూ 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా విభజించి కార్మికుల పొట్టగొడుతున్నారని, కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు రుణాలు మాఫీ చేస్తూ రైతులకు మాత్రం రుణాలు మాఫీ చేయడం లేదని, ఇప్పటికైనా దేశ ప్రజలు బిజెపి పరిపాలనలో జరుగుతున్న దురాగతాలను అర్థం చేసుకొని బిజెపి, బిఆ ర్ యస్ ప్రభుత్వాలను గద్దె దించాలని భారతదేశాన్ని లౌకిక సెక్యులర్ దేశంగా కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, రైతు సంఘం మండల కార్యదర్శి బీరవెల్లి సుధాకర్ రెడ్డి, ఎస్కే మస్తాన్, శాఖ కార్యదర్శి అనంతుల కృష్ణయ్య, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు వల్లపు శ్రీనివాస్, కొరట్ల వీరయ్య, నోసిన పాపులు, విజయవాడ సిటీ నాయకులు కొరట్ల శ్రీనివాస్, చేపల సైదులు, సైదాచారి,ఉపేంద్ర చారి, భద్రయ్య చారి,రామయ్య, సత్తయ్య, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# జీతాలిప్పించండి

## -విసి ఛాంబర్‌ను ముట్టడించిన సిబ్బంది

**టి మీడియా, సెప్టెంబర్ 7,గుడిపల్లి (చిత్తూరు) :** 4 నెలలుగా తమకు రావల్సిన జీతాలను ఇవ్వాలంటూ ... బోధనేతర సిబ్బంది కలిసి ద్రావిడ విశ్వవిద్యాలయ విసి ఛాంబర్‌ను ముట్టడించిన ఘటన గురువారం గుడిపల్లి మండలం ద్రావిడ విశ్వవిద్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ .... గత నాలుగు నెలల నుండి జీతాలు ఇవ్వకుండా తమపై కక్షగట్టారని ఆరోపించారు. తమ జీవితాలను వెంటనే చెల్లించాలని కోరుతూ ... శాంతియుత నిరసన చేస్తున్నామన్నారు. ' పెంచిన జీతాలు దేవుడెరుగు..మాకు నాలుగు నెలల నుండి రావాల్సిన జీతభత్యాలను వెంటనే చెల్లించాలి ' అని లేకపోతే తమ కుటుంబాలు రోడ్డునపడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. జీతాల కోసం గత సంవత్సర కాలం నుండి ధర్నాలు, నిరసనలు, జీతాలు చేస్తున్న దౌర్భాగ్య పరిస్థితి తమదని కంటతడిపెట్టారు.



# కూలిన గోడ ఇద్దరు కూలీలు మృతి

## -మరో ఇద్దరి పరిస్థితి విషమం



**టి మీడియా, సెప్టెంబర్ 7.హైదరాబాద్ :** భవన నిర్మాణ పనులు చేస్తుండగా, గోడ కూలిపోవడంతో ఇద్దరు కూలీలు మృతి చెందగా, మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ దుర్ఘటన గురువారం హైదరాబాద్‌లోని కెపిహెచ్‌బి పరిధి అడ్డగుట్టలో జరిగింది. భవనపు ఆరో అంతస్తులో పనులు చేస్తుండగా ఒక్కసారిగా గోడ కూలిపోవడంతో ఇద్దరు కూలీలు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. వారిద్దరిని ఆసుపత్రికి తరలించారు. ఆ ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. మరణించిన కూలీలు బీహార్‌కు చెందినవారుగా గుర్తించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# హెూంగార్డులను ప్రభుత్వ ఉద్యోగులతో

## -సమానంగా చూడాలి: కిషన్‌రెడ్డి

**టి మీడియా, సెప్టెంబర్ 7.హైదరాబాద్:** హెూంగార్డు రవీందర్ ఆత్మహత్యకు యత్నించడం బాధాకరమని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. డీఆర్‌డీవో అపోలో ఆస్పత్రిలో రవీందర్‌ను ఆయన పరామర్శించారు.అనంతరం మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ హెూంగార్డు వ్యవస్థను ప్రభుత్వం అవమానిస్తోందని విమర్శించారు. హెూంగార్డు వ్యవస్థలో శ్రమదోపిడీ జరుగుతోందని.. ప్రతికూల పరిస్థితుల్లో వారు విధులు నిర్వర్తిస్తున్నారని చెప్పారు. హెూంగార్డులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా చూడాలన్నారు. ప్రత్యేక బందోబస్తు సమయాల్లో ప్రత్యేక అలవెన్స్‌లు ఇవ్వాలని కిషన్‌రెడ్డి కోరారు. హెూంగార్డులను క్రమబద్ధీకరిస్తామని అసెంబ్లీలో సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని.. ఆ మాట నిలబెట్టుకోవాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు.



# మరోసారి తిరుమల ఆలయం

## -మీద నుంచి వెళ్లిన విమానం



**టి మీడియా, సెప్టెంబర్ 7,తిరుమల :** తిరుమల శ్రీవారి ఆలయంపై విమానాలు వెళ్తుండటం ఇటీవలి కాలంలో పరిపాటిగా మారింది. ఓవైపు దీనిపై వివాదం కొనసాగుతుండగానే గురువారంమరోసారి మరో విమానం ఆలయంపై నుంచి వెళ్లింది. ఆలయం పైనుంచి విమానాలు వెళ్లడం ఆగమ శాస్త్రానికి వ్యతిరేకమని టీటీడీ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. అయినప్పటికీ విమానయాన శాఖ అధికారులు దీన్ని పట్టించుకోవడం లేదు. తిరుమలపై విమాన రాకపోకలను నిషేధించాలని కేంద్ర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాను టీటీడీ అధికారులు కోరినప్పటికీ ఆయన స్పందించలేదు. మరోవైపు ఆలయంపై మరోసారి విమానం వెళ్లడంపై యాత్రికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# కుమార్తెకు ప్రేమ వివాహం

## -జరిపించిన వైసిపి ఎమ్మెల్యే

**టి మీడియా, సెప్టెంబర్ 7.ప్రొద్దుటూరు (వైఎస్ఆర్) :** వైఎస్ఆర్ జిల్లా ప్రొద్దుటూరు వైసిపి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తన మొదటి కుమార్తె పల్లవికి ప్రేమ వివాహం జరిపించారు. పవన్ అనే యువకుడితో సాంప్రదాయబద్ధంగా బొల్లవరంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో పెద్దల సమక్షంలో పెండ్లి చేశారు. ఆ తరువాత ప్రొద్దుటూరులోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి మ్యారేజ్ రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ... తన కుమార్తె ఇష్టప్రకారం వారిని ఆశీర్వదించి ప్రేమ వివాహం జరిపించానన్నారు. కలిసి చదువుకున్న రోజుల్లో వారిద్దరూ ఇష్టపడటంతో.. డబ్బు, హెూదా, కులానికి విలువ ఇవ్వకుండా వారి ఇష్టప్రకారమే అంగీకరించి వివాహం చేశామని ఎమ్మెల్యే తెలిపారు.



# ఓటర్ అవగాహన కార్యక్రమంలో భాగంగా ముగ్గుల పోటీలు



**టి మీడియా, సెప్టెంబర్ 7, హుజూర్ నగర్ :** ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం హుజూర్నగర్ తాసిల్దార్ కార్యాలయం నందు ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది, మెప్మా సిబ్బంది, బిఎల్ఓ లు, ఆఫీసు కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది. మొదటి బహుమతికి గాను వెయ్యి రూపాయలు, రెండో బహుమతి 500 రూపాయలు, మూడో బహుమతి 300 రూపాయలను, సర్టిఫికెట్లను గౌరవ హుజూర్నగర్ డివిజన్ ఆర్డిఓ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో తాసిల్దార్ హుజూర్నగర్ ఎలక్షన్ డి టి కమలాకర్, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలి

**టీ మీడియా, సెప్టెంబర్ 7, వనపర్తి బ్యూరో :** గత 15 సంవత్సరాలుగా సమగ్ర శిక్షణలో పనిచేస్తున్న వివిధ రకాల ఉద్యోగులందరిని పర్మినెంట్ చేయాలని టిఎస్ యుటిఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ఎస్ రవి ప్రసాద్ గౌడ్, డి .కృష్ణయ్య డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎస్ఎస్ఎ ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు వారు సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్ఎస్ఎల పనిచేస్తున్న కేజీబీవీ, యుఆర్ఎస్, కంప్యూటర్ ఆపరేటర్స్,యంఐఎస్ కోఆర్డినేటర్స్ తదితర ఉద్యోగుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత లేక వ్యక్తి చాటిని తలపించే విధంగా పనిచేస్తున్నారని, కనీస వేతనానికి నోచుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచకపోగా కనీసం హెల్త్ కార్డు గాని, సెలవుల గాని లేవని ఆవేదన వ్యక్తం చేశారు . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు నెపము నెట్టుకొని ఉద్యోగులకు తీరని అన్యానం చేస్తున్నారని ఆరోపించారు.



## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో
# శ్రీకృష్ణాష్టమి జన్మదిన వేడుకలు..



**టి మీడియా. సెప్టెంబర్ 7,లక్షేటిపేట** :మంచిర్యాల జిల్లా లక్షేటిపేట మండల కేంద్రంలోని కృష్ణ వేణి టాలెంట్ స్కూల్లో కృష్ణాష్టమి జన్మదిన వేడుకలను గురువారం రోజున ఘనంగా నిర్వహించారు , కృష్ణుడు గోపికల వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. శ్రీకృష్ణుని పటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు చేసి అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులందరూ కృష్ణుని మరియు గోపిక వేషధారణలో చూడముచ్చటగా ఉన్నారని వారిని ఇంత అందంగా తయారు చేసిన విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ చంద్రశేఖర్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మన దేశ పండుగలు మరియు వాటి విలువలు సంస్కృతి సాంప్రదాయాలు ఇటువంటి కార్యక్రమాల ద్వారా తెలియజేస్తున్నాము అని తెలిపారు. పేరెంట్స్ కమిటీ ప్రెసిడెంట్ రమేష్ జైన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో విద్యార్థులు సుమారు 300 మంది కృష్ణుడు మరియు గోపిక వేషదారణలో వచ్చారని, వారు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయని తెలిపారు. కృష్ణుడు మరియు గోపిక వేషధారణలో వందమంది విద్యార్థులను ఎంపిక చేసి వారికి బహుమతులు రమేష్ చంద్ జైన్ అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఎంబడి రమేష్, పెట్టం తిరుపతి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చేయని నేరానికి25 ఏళ్ళుగా దుబాయ్ జైల్లో
## విడుదల చేసేందుకు ప్రయత్నం



**టి మీడియా, సెప్టెంబర్ 7,కరీంనగర్:** చేయని నేరానికి 25 ఏళ్ళు జైల్లో ఉండాల్సి వచ్చింది. దుబాయ్ జైల్లో తెలంగాణ వాసులు పడరాని కష్టాలు పడుతున్నారు. వారిని విడిపించేందుకు ప్రభుత్వం కూడా గట్టిగానే ప్రయత్నిస్తోంది. దేశం కానీ దేశంలో తమవారు జైల్లో ఎలా ఉన్నారో తెలియక బాధితుల కుటుంబ సభ్యులు కన్నీళ్లతో ఎదురు చూస్తున్నారు. ఇది కథకాదు..రాజన్న సిరిసిల్ల వాసుల కన్నీటి గాథ..ఉపాధి కోసం విదేశాలకు వెళ్తే.. జైలు జీవితాన్ని గడుపుతున్నారు సిరిసిల్ల వాసులు. ఒక్క వ్యక్తి హత్య కేసు లో.. నిందితులుగా జిల్లా వాసులను చేర్చారని వారి కుటుంబీకులు రోధిస్తూ చెప్పారు. అక్కడి బాషా రాక.. అక్కడి చట్టాలు తెలియక జైల్లో మగ్గుతున్నారని వాపోయారు. వారిని విడిపించేందుకు ఇటు రాష్ట్ర ప్రభుత్వం తో పాటు అటు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. నేపాలి హత్య కేసులో వీరిని దోషులుగా తెల్చింది అక్కడి కోర్టు. పూర్తి వివరాల్లోకి వెళితే.రాజన్న సిరిసిల్ల జిల్లా పెద్దూర్ గ్రామానికి చెందిన శివరాత్రి మల్లేశం, రవి చెందిన ఇద్దరు అన్నదమ్ములు, చందుర్తి మండలానికి చెందిన ఇద్దరు గోళం నాంపల్లి, శివరాత్రి హనుమండ్లు, కొనరావుపేట గ్రామానికి చెందిన దండుగుల లక్ష్మణ్ దుబాయ్ కి వెళ్ళారు. వెళ్లిన ఆరు నెలల అనంతరం నేపాల్ కు చెందిన బహదూర్ సింగ్ అనే వాచ్మెన్ హత్యకు గురయ్యాడు. అక్కడే పని చేస్తున్న జిల్లా వాసులు ఈ ఐదుగురు కేసులో ఇరుక్కున్నారు భాష సరిగా రాకపోవడంతో పోలీసులకు ఏం చెప్పారో తెలియదు కానీ శిక్ష రుజువు కావడంతో దుబాయ్ కోర్టు మొదట పదేళ్ల జైలు శిక్ష వేశారు అనంతరం%ో% 25 ఏళ్ల శిక్ష విధించింది. దుబాయ్ చట్టాల ప్రకారం హత్య గురైన వ్యక్తి కుటుంబ సభ్యులు క్షమా భిక్ష పెడితే విడుదల అవకాశం ఉండగా 2011లో ఎమ్మెల్యే కేటీఆర్ చొరవ తీసుకొని ఒకసారి నేపాల్ కూడా వెళ్లి వచ్చారు. హత్యకు గురైన వ్యక్తి కుటుంబ సభ్యులతో లాయర్ అనురాధ, ఇతర ప్రతినిధుల సహకారంతో సంతకాలు చేయించారు. వారికి ఆర్థికంగా కేటీఆర్ పదిహేను లక్షల రూపాయల చెక్కును అందించారు. అప్పుడే దుబాయ్ లో చట్టాలు మారడంతో విడుదల గగనమైంది. వీరి క్షమాభిక్ష పిటిషన్ దుబాయ్ కోర్టు కొట్టి వేసింది.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన మాజీ మంత్రి
## డా.జి. చిన్నారెడ్డి



**టీ మీడియా, సెప్టెంబర్ 7, పెద్దమందడి:** పెద్దమందడి గ్రామానికి చెందిన తెలుగు శ్రీనివాసులు చేపల వేటకు వెళ్లి మరణించారు. అట్టి విషయం గ్రామ నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీమంత్రి చిన్నారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా వారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని పంపించారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా తోడు ఉంటుందని ధైర్యం చెప్పారు. మండల అధ్యక్షుడు సి. పెంటన్న పెంటన్న, పెద్దమందడి గ్రామ అధ్యక్షుడు అడ్వకేట్ త్రినాథ్, జిల్లా ఎస్సి సెల్ కార్యదర్శి గట్టు మన్యం, సుదర్శన్ రెడ్డి. రామ్ సింగ్ నాయక్. గట్టు దయాకర్, శ్రీనివాసులు, రఘు, బాల్రాజ్, రాఘవేందర్, బికే నాయక్, గట్టు రాజు, పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లో చేరిన
# 100 కుటుంబాలు

**- ఎల్లప్పుడూ పేదలకు అండగా ఉంటాను**



**- ఎమ్మెల్యే సైదిరెడ్డి**

**టి మీడియా, సెప్టెంబర్ 7, హుజూర్ నగర్ :** సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ మండల కేంద్రంలోని రామస్వామి గుట్ట కాలనీ వద్ద నుండి కాంగ్రెస్ నుండి 100 కుటుంబాలు బిఆర్ఎస్ ఎమ్మెల్యే సైదిరెడ్డి ఆధ్వర్యంలో చేరారు. వీరిని ఉల్లిని కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరుపేదలైన వీరికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే సైదిరెడ్డి మాటివ్వడం జరిగింది. మీ పేదలకు ఎటువంటి ఆపద వచ్చినా ఇటువంటి సహాయం చేయాలన్న నేను మీ ముందు ఉంటూ, అన్ని విధాలుగా సహాయపడుతూ ఉంటానని మాట ఇవ్వడం జరిగింది. త్వరలోనే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉన్న ఇండ్లకు పట్టాలు ఇవ్వటం తో పాటు మీకు బీసీ బందు, దళిత బంధు, ఇలా అన్ని అన్ని బందులు వచ్చేలా చూస్తా అంటూ డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు అప్లికేషన్ పెట్టుకొని ఎవరికి ఇచ్చిన వారి ఇండ్లలో తక్షణమే ఉండాలని, ఎటువంటి బ్రోకర్లను లంచగొండులను నమ్మి మోసపోవద్దని తెలియజేశారు.

# బూత్ స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలి
## - బిజెపి నాయకులు



**టీ మీడియా, సెప్టెంబర్ 7, ఖిల్లా ఘనపురం:** గురువారం ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని కోర్ కమిటీ సమావేశం మండల అధ్యక్షుడు నవీన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైలం గారు బిజెపి వనపర్తి నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ బిజెపి నాగర్ కర్నూల్ ఫుల్ టైమర్ బుడ్డన్న గారు విచ్చేసి మాట్లాడుతూ.. ఘనపూర్ మండలంలో 42 బూతులకు పూర్తిస్థాయి కమిటీని నియమించాలని గ్రామాలలో పార్టీ ఇచ్చే ప్రతి ప్రోగ్రాములు నిర్వహించాలని అదేవిధంగా నా దేశం నా మట్టి కార్యక్రమం ప్రతి గ్రామాలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం వయసున్న వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని కోర్ కమిటీలో మండల కోరు కమిటీ సభ్యులకు దిషా నిర్దేశం చేయడం జరిగింది.ఈ కోర్ కమిటీ సమావేశంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బుచ్చిబాబు గౌడ్ బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు సోలిపూర్ ఉపసర్పంచ్ రాంరెడ్డి మండల ప్రధాన కార్యదర్శిలు ఆంజనేయులు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అభ్యర్థి గా బూర శకుంతల దరఖాస్తు



**టి మీడియా. సెప్టెంబర్ 7,సూర్యాపేట జిల్లా బ్యూరో:** బీజేపీ తరపున కోదాడ అసెంబ్లీకి ఎమ్మెల్యే అభ్యర్థి గా సూర్యాపేట జిల్లా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బూర శకుంతల గౌడ్ గురువారం రాష్ట్ర బిజెపి కార్యాలయంలో దరఖాస్తు వేశారు. ఈ సందర్భంగా శకుంతల గౌడ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు అందు బాటులో ఉండి, బీసీ, ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీ ప్రజల అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు.కోదాడ పట్టణ,మండల కేంద్రముతో పాటు నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో బీజేపి కేంద్ర నిధులతో సంక్షేమ కార్యక్రమాలు విరివిగా చేపట్టి నియోజకవర్గం ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపు తానని హామీ ఇచ్చారు. ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి నియోజకవర్గంలో నాయకులు కార్యకర్తలు సలహా మేరకు నడుచుకుంటానని, బీసీ, ఎస్సీ, ఎస్టీ రాజకీయ నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ కలిసి బీజేపి పార్టి తరపున పోటీలో ఉండే తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శకుంతల గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# ద్వేషాన్ని వదిలి దేశాన్ని ప్రేమిద్దాం

**- ఏఐసీసీ, టిపిసిసి**



**టీ మీడియా సెప్టెంబర్ 7, పెద్దమందడి :** ఏఐసీసీ ఆదేశానుసారం గురువారం పెద్దమందడి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ గత సంవత్సరం సెప్టెంబర్ 7వ తేదీన ప్రారంభించిన భారత్ జోడో యాత్ర, ప్రారంభమై విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాన్ని కాంగ్రెస్ పార్టీ ఆశయాలను ప్రజలకు వివరించిన తీరును మలి ప్రజలకు వివరించడం కోసం మండల కేంద్రాలలో ర్యాలీ ని నిర్వహించడం జరిగింది .ఈ విజయోత్సర్యాలీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సి. పెంటన్న యాదవ్ .అధ్యక్షత వహించగా పెంటన్న, ఐ.సత్తిరెడ్డి. శ్రీనాథ్. గట్టు మన్యం .పాల్గొని ర్యాలీ నీ ఉద్దేశించి మాట్లాడుతూ.. ఏఐసీసీ ముఖ్య నాయకుడు భావి భారత ప్రధాని. రాహుల్ గాంధీ సెప్టెంబర్ 7, 2022 న కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు 14 రాష్ట్రాల మీదుగా 145 రోజులు 4081 కిలోమీటర్లు నడవడం జరిగింది. ఆయన వానను చలిని ఎండను లెక్కచేయకుండా భారత ప్రజలను ఐక్యం చేయుట కోసం భారత్ జోడో యాత్ర చేశారని గుర్తు చేశారు. జోడోయాత్ర లో కేంద్ర ప్రభుత్వం కనిష్ట భద్రతను కల్పించిన దేశం కోసం ప్రాణాన్ని పణంగా పెట్టి యాత్ర చేశారని తెలిపారు. రెండు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా అవసరాలను తీర్చడంలో విఫలమయ్యారని ఎలక్షన్ల ముందర పథకాలను ప్రవేశపెట్టి అవి ఆ పార్టీ నాయకులకే వర్తింపచేయడం సిగ్గుచేటు అని ఆరోపించారు. బీసీ దళిత బందు అంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఎలక్షన్ల ముందు ప్రజలు గుర్తుకొస్తారని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజా అవసరాలను నిరంతరం పరిష్కరిస్తామని తెలిపారు. పెద్దమందడి మండల అధ్యక్షుడు సి. పెంటన్న యాదవ్ మాజీ సింగల్ విండో డైరెక్టర్. ఐ. సత్తిరెడ్డి, పెద్దమందడి గ్రామ అధ్యక్షుడు అడ్వకేటర్, త్రీనాథ్ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి, గట్టు మన్యం, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు, గట్టు దయాకర్ కిసాన్ సెల్ అధ్యక్షుడు, సుదర్శన్ రెడ్డి. యూత్ అధ్యక్షుడు శ్రీనివాసులు సోషల్ మీడియా కోఆర్డినేటర్. గట్టు రాజు. సింగల్ విండో డైరెక్టర్లు .నరేష్ కుమార్ రామ్ సింగ్ నాయక్ జిల్లా ఎస్టీ సెల్, బి కే నాయక్, బీసీ సెల్ అధ్యక్షుడు రఘు, వెంకటేష్, చెన్నకేశవులు తిమ్మన్న, రఘు, బాల్రాజ్ గోవర్ధన్,శివ, వెంకటన్న, మొగిలి శివరాజ్, పార్టీ కార్యకర్తలు, మహిళ లు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ జోడో యాత్ర ను దేశ ప్రజలందరూ ఆశీర్వదించారు



**టీ మీడియా, సెప్టెంబర్ 7, ఖిల్లా ఘనపురం:** దేశం రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ రానున్న ఎన్నికల్లో ప్రభంజనం సృష్టిస్తుంది. ర్యాలీలో మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ వక్తలు ఏఐసీసీ టిపిసిసి ఆదేశానుసారం గురువారం ఖిల్లా గణపురం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ గారు గత సంవత్సరం సెప్టెంబర్ 7వ తేదీన ప్రారంభించిన భారత్ జోడో యాత్ర ప్రారంభమై విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాన్ని కాంగ్రెస్ పార్టీ ఆశయాలను ప్రజలకు వివరించిన తీరును మలి ప్రజలకు వివరించడం కోసం మండల కేంద్రాలలో ర్యాలీ ని నిర్వహించడం జరిగింది. ఈ విజయోత్సర్యాలీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా వనపర్తి జిల్లా వికలాంగుల కమిటీ అధ్యక్షుడు గంజాయి రమేష్ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య పాల్గొని ర్యాలీ నీ ఉద్దేశించి మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా అవసరాలను తీర్చడంలో విఫలమయ్యారని ఎలక్షన్ల ముందర పథకాలను ప్రవేశపెట్టి అవి ఆ పార్టీ నాయకులకే వర్తింపచేయడం సిగ్గుచేటు అని ఆరోపించారు. బీసీ దళిత బందు అంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఎలక్షన్ల ముందు ప్రజలు గుర్తుకొస్తారని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజా అవసరాలను నిరంతరం పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల డాక్టర్ సెల్ జిల్లా నరేందర్ గౌడ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దేవిజా నాయక్ ఎం దేవన్న యాదవ్ ఎంపీటీసీ విజయలక్ష్మి, మున్నూరు జయకర్ బెస్తనారాయణ అజీమ్ యాదయ్యచిట్యాల లింగస్వామి గోవిందు నాయక్ వెంకట్ రాములు గౌడ్ పి సతీష్ కుమార్ రెడ్డి శ్రీను వాసనాగేశ్వర్ చెన్నయ్య దయాకర్ రెడ్డి మల్కాపురం నరేందర్ గౌడ్ రాజమల్లయ్య శరవంద మహేష్ అజీమ్ మైబు ఆగారం కృష్ణయ్య దుర్గ బెస్త బాలయ్య ఆంజనేయులు కొండయ్య పాల్గొన్నారు.

# గులాబీ జెండా మళ్లీ తప్పకుండా ఎగరాల్సిందే

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బాల్క సుమన్**




**టీ మీడియా, సెప్టెంబర్ 7, రామకృష్ణాపూర్ :** మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో గురువారం చెన్నూరు నియోజకవర్గ స్థాయి ఎన్నికల కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ విప్, చెన్నూరు ఎమ్మెల్యే, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు బాల్క సుమన్ అధ్యక్షతన,ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా వచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రానున్న ఎన్నికలకు సంబంధించి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.రెండు దశాబ్దాలుగా తెలంగాణ ప్రజలను కాపాడుతున్నది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే. సకలజనుల సమ్మె, సింగరేణి సమ్మె వంటి అనేక పోరాటాలతో తెలంగాణ సమాజాన్ని ఏకోముఖంగా ఏకం చేసి గమ్యాన్ని ముద్దాడే వరకు కు సంకల్పంతో కొట్లాడిన వ్యక్తి కేసీఆర్.

తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో 2014లో 63 సీట్లు 2018 లో 85 సీట్లు సాధించాము. రానున్న శాసనసభ ఎన్నికల్లో కూడా 100 సీట్లతో హ్యాట్రిక్ సర్కార్ ఏర్పాటు చేయబోతున్నాం.కోటి ఎకరాలకు సాగునీరు అందించే కాళేశ్వరం ప్రాజెక్ట్, వలసల జిల్లాకు కృష్ణమ్మ నీళ్లు పారించిన కెసిఆర్ గొప్పతనమే.కార్యకర్తలు అందరూ కుటుంబ సభ్యుల్లా ఐకమత్యంతో పని చేయాలి.ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో పార్టీలో మరింత చురుకుగా పని చేయాలి. వార్డ్ కమిటీలు, గ్రామ కమిటీలను ఎప్పుడూ చురుకుగా పనిచేసేలా చూడాలి. ముఖ్యంగా యువకులు, గ్రామ మహిళ కమిటీలు మరింత ఉత్సాహంగా పనిచేసేలా ప్రోత్సహించాలి.త్వరలోనే ఈ రెండు కమిటీలను ఏర్పాటు చేస్తాం. గ్రామ, మున్సిపాలిటీలలోని కులసంఘాలు,యూనియన్లతో సన్నిహితంగా ఉండాలి.వారి సమస్యలపై కూడా దృష్టి సారించాలి.నియోజక వర్గంలో రైతుబంధు, రైతు భీమా, దళితబంధు, బీసీబందు, మైనార్టీ బందు, కళ్యాణ లక్ష్మి – షాదీ ముబారక్, ఇన్ని పథకాలు కేసీఆర్ తోనే సాధ్యమైందని చెప్పడం జరిగింది.గ్రామ,వార్డు పరిధిలో గల నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులందరినీ కలుపుకొని సమన్వయంతో ముందుకు వెళ్లాలి. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ నాయకులు కెంగర్ల కమల్లయ్య, ఆర్కేపి చైర్ పర్సన్ జంగం కళ, సాగర్ రెడ్డి,అబ్దుల్ అజీజ్, ఎన్నికల కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

# విద్యుత్ బిల్లుల మోత మోగిస్తున్న అధికారులు

**టీ మీడియా, సెప్టెంబర్ 7, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లాలో విద్యుత్ శాఖ అధికారులు తమకు ఇష్టం వచ్చినప్పుడు కరెంట్ బిల్లులు వినియోగదారులకు ఇస్తున్నారు. నెలలో 33 రోజులకు లేదా 34 రోజులకు ఇలా వారికి ఇష్టం వచ్చినప్పుడు కరెంట్ బిల్లులు ఇస్తుండడంతో యూనిట్లు పెరిగి బిల్లుల మోత మోగుతోందని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోనే విద్యుత్ శాఖ అధికారుల తీరు ఇలా ఉంటే ఇక మారుమూల పల్లెల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఇక కరెంట్ బిల్లుల బకాయిల విషయానికి వస్తే ఎవరైనా నిరుపేద కుటుంభాలు, మధ్య తరగతి వారు ఒక్క నెల కరెంట్ బిల్లు కట్టకపోతే విద్యుత్ శాఖ అధికారులకు ఎక్కడ లేని ఉద్యోగ ధర్మం గుర్తుకు వచ్చి క్షణాల్లో వారి ఇంటి కనెక్షన్ ను కట్ చేసి వారి ప్రతాపం ఏంటో చూపిస్తున్నారు. అదే ప్రజాప్రతినిధులు, చోటా మోటా లీడర్లు, కాస్తా పలుకుబడి ఉన్న నాయకులు, ప్రభుత్వ కార్యాలయాలు ఇలా కాస్తా హైలెవల్ వారు




నెలల తరబడి కట్టకపోయినా పట్టించుకోరు. అంతేకాదు ఏదైనా సమస్య వచ్చినా , ఏదైనా సమాచారం అవసరం ఉన్నా జిల్లా స్థాయి నుంచి మండల స్థాయి వరకు విద్యుత్ శాఖ అధికారులు సాధారణ ప్రజల ఫోన్లు కూడా లిఫ్ట్ చేయరు. ఏదైనా తమ ప్రతాపం సాధారణ, మధ్య తరగతి , నిరుపేద ప్రజల పైనే అన్నది బహిరంగ రహస్యం.

# రాబోయే రోజుల్లో రఘు అన్న పెండ్లి కానుక

**- కుక్కల వెంకన్న**



**టి మీడియా. సెప్టెంబర్ 7. హుజూర్ నగర్.** సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ పట్టణ కేంద్రంనికి చెందిన ప్రస్తుత కౌన్సిలర్ యడ్ల భవాని వివాహ మహోత్సవానికి యడ్ల విజయ్ ఆహ్వానం మేరకు వివాహ కార్యక్రమంలో పాల్గొని, రఘు అన్న కానుకను,ఓజో ఫౌండేషన్ ఇంచార్జీ కుక్కల వెంకన్న చేతుల మీదుగా అందజేసి వధూవరులను ఆశీర్వాదించారు.అదేవిధంగా చెన్నైపాలెంలోనీ ఓజో ఫౌండేషన్ సభ్యుని వివాహ కార్యక్రమంలో పాల్గొని పట్టుచీర బహుకరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కుక్కల వెంకన్న మాట్లాడుతు, ఈ నియోజకవర్గంలో రఘు అన్న చేయుతా ద్వారా ఎస్ సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణాలలోని పేదల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నరు రఘు అన్న లాంటి మంచి వ్యక్తికి మీరు అందరూ కూడా తోడుగా ఉండాలని, రాబోయే రోజులలో అన్నగారికి ఒక అవకాశం ఇవ్వాలని కోరుకుంటున్నానని, రాబోయే రోజుల్లో రఘు అన్న కానుకగా పెళ్ళి చేసుకొనే వధువుకు పట్టుచీర తోపాటు 25000 రూపాయలు కానుకగా ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యడ్ల విజయ్, నక్కని నరేష్, బొమ్మకంటి సైదులు ముదిరాజ్, మంజూర్, ఈశ్వర్ నాయక్, ఉపేందర్ నాయక్, ఆవులపాటి శ్రీను, నేమ్మోజు సాయి విరాట్, తిరుపతి, పాల్గొన్నారు.

# ఓల్డ్ సిటీలో గోల్‌మాల్..

**ఫంక్షన్ హాల్ మాటున మిడ్‌నైట్ హోటల్**

**ఇక్కడ్నుంచే పక్కా స్కెచ్**



**టి మీడియా, సెప్టెంబర్ 7,హైదరాబాద్ :** మరోవైపు ఇదే ప్రాంతంలో ఈ మధ్యకాలంలో జరిగిన క్రైమ్‌ల్లో కొన్ని హత్యలు, హత్యాయత్న కేసులు ఏకంగా రాష్ట్రాన్నే కుదిపి వేశాయి. కొన్ని రోజుల క్రితమే రాష్ట్ర హోంమంత్రి ఉన్నత స్థాయి అధికారులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి.. పాతబస్తీ బార్కస్ పహాడీ షరీఫ్ బండ్లగూడ చాంద్రయణగుట్ట పై ప్రత్యేక ఫోకస్ పెట్టారు...ఇతర ప్రాంతాల నుంచఓల్డ్ సిటీలో గోల్‌మాల్.. ఫంక్షన్ హాల్ మాటున మిడ్‌నైట్ హోటల్... ఇక్కడ్నుంచే పక్కా స్కెచ్..!పాత బస్తీలో రోజురోజుకు పెరుగుతున్న క్రైమ్ పై ఉన్నత స్థాయి అధికారులు ఫోకస్ చేశారు. అసలు పాతబస్తీలో ఎందుకు నేరాలు పెరుగుతున్నాయి.. అనే అంశం పైన ఆరా తీస్తే నమ్మలేని నిజాలు బయటపడ్డాయి%ో%365 రోజులు రద్దీగా ఉండే ఒక ఫంక్షన్ హాల్ పైన బండ్లగూడ ఇన్స్పెక్టర్ షాకిర్ అలీ తన సిబ్బందితో దాడులు చేసి ఒక పెద్ద రహస్యాన్ని ప్రపంచానికి చూపించారు. ఫంక్షన్ హాల్ ముసుగులో లోపల ఫైవ్ స్టార్ హోటల్లో లాంటి సదుపాయాలతో కూడిన అక్రమంగా హోటల్ నడుపుతున్నారు. పాతబస్తీ బార్కస్ ఏరియాలో నాన్ వెజ్ విదేశీ ఫుడ్ తోపాటు వందల కొద్ది వెరైటీలు ఈ ప్రాంతంలో దొరుకుతూ ఉంటాయి. దేశ విదేశాల నుంచి కాకుండా అరబ్ దేశస్తులు ఇక్కడకు ఎక్కువగా వస్తూపోతూ ఉంటారు. విదేశీ పర్యాటకులు ఎక్కువగా ఈ ప్రాంతానికి రావడంతో ఇక్కడ విదేశీ ఫుడ్ హోటల్స్ ఎక్కువ నడుస్తుంటాయి.మరోవైపు ఇదే ప్రాంతంలో ఈ మధ్యకాలంలో జరిగిన క్రైమ్‌ల్లో కొన్ని హత్యలు, హత్యాయత్న కేసులు ఏకంగా రాష్ట్రాన్నే కుదిపి వేశాయి. కొన్ని రోజుల క్రితమే రాష్ట్ర హోంమంత్రి ఉన్నత స్థాయి అధికారులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి.. పాతబస్తీ బార్కస్ పహాడీ షరీఫ్ బండ్లగూడ చాంద్రయణగుట్ట పై ప్రత్యేక ఫోకస్ పెట్టారు%ో%ఇతర ప్రాంతాల నుంచి యువకులు ఇక్కడకు వచ్చి పెద్ద పెద్ద ప్లానింగ్లు చేసి నేరాలకి పాల్పడుతున్నట్లు గుర్తించారు. ఇక్కడ వందలకొద్దీ యువకుల్ని చూసిన పోలీసులు ఆశ్చర్యపోయారు%ో%కొంతమంది యువకులైతే పోలీసులను చూసి మేము ఫంక్షన్ కి వచ్చామని చెప్పారు. కొంతమంది యువకులైతే మేము ఫంక్షన్ హాల్ కి వచ్చి డబ్బులు ఇచ్చి డిన్నర్ చేస్తున్నామని చెప్పారు%ో%ఇన్స్పెక్టర్ వందల కొద్ది యువకులకు కౌన్సిలింగ్ ఇచ్చి అక్కడ నుంచి పంపి వేసిన తర్వాత అక్రమంగా నిర్వహిస్తున్న హోటల్ యజమానిపై కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు.

# సాగునీటి రంగ నిర్వహణలో వైసిపి విఫలమైంది: చంద్రబాబు



**టి మీడియా, సెప్టెంబర్ 7,కళ్యాణదుర్గం:** సాగునీటి రంగ నిర్వహణలో వైసిపి ప్రభుత్వం విఫలమైందని టిడిపి అధినేత చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా కళ్యాణదుర్గంలో నిర్వహించిన 'వ్యవసాయ సంక్షోభంపై ప్రజావేదిక' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. హంద్రీనీవా, భైరవానితిప్ప ప్రాజెక్టులను పాలకులు అటకెక్కించి పంటలకు నీరందకుండా చేశారని చంద్రబాబు ఎదుట అన్నదాతలు గోడు వెళ్లబోసుకున్నారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ తక్కువ వర్షపాతం నమోదయ్యే అనంతపురం జిల్లా రైతులకు పెట్టుబడి రాయితీ, పంట బీమా ఇచ్చిన ఘనత టిడిపిదేనని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో హంద్రీనీవాపై రూ.4,200 కోట్లు ఖర్చు చేశామన్నారు. అనంతపురం జిల్లాపై ప్రత్యేక దృష్టి సారించామని.. ప్రాజెక్టులను పూర్తిచేసి ప్రతి ఎకరాకు నీరిస్తామన్నారు. రాయలసీమను ఉద్యానహబ్‌గా మారుస్తామని ఆయన హామీ ఇచ్చారు. రైతుల్లో చైతన్యంతోనే వ్యవసాయ రంగాన్ని బతికించవచ్చని చెప్పారు. 'రైతు బతకాలి.. జగన్ పోవాలి' అని ఈ సందర్భంగా చంద్రబాబు నినదించారు.

## హింస, అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే
# సనాతన రగడ : ఉదయనిధి స్టాలిన్



**టి మీడియా, సెప్టెంబర్ 7,చెన్నై :** సనాతన ధర్మాన్ని నిర్మూలించాలన్న వ్యాఖ్యలతో విమర్శలు ఎదుర్కొంటున్న తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ తన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని పునరుద్ఘాటించారు. బీజేపీ నేతలు తనపై దాఖలు చేస్తున్న కేసులు, ఫిర్యాదులను న్యాయపరంగా తాను ఎదుర్కొంటానని పేర్కొన్నారు. తనపై కాషాయ నేతల ఎదురుదాడి, కేసుల నమోదును ప్రస్తావిస్తూ బీజేపీ నేతల మనుగడ ఇదేనని, వారికి ఎలా ప్రజల్లో ఉండాలో తెలియదని మండిపడ్డారు.తన తలపై రివార్డు ప్రకటించిన అయోధ్య ప్రధాన పూజారి ఉదంతంపై స్పందిస్తూ స్వామీజీల దిష్టిబొమ్మలు దగ్ధం చేయడం, కేసులు నమోదు చేయడం వంటివి చేయవద్దని డీఎంకే శ్రేణులను ఉదయనిధి స్టాలిన్ కోరారు. తనపై నమోదైన కేసులను తానున్యాయపరంగా ఎదుర్కొంటానని చెప్పారు. మణిపూర్‌లో చెలరేగిన ఘర్షణల్లో 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం, 7.5 లక్షల కోట్ల అవినీతి నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే మోదీతో పాటు మోదీ బృందం సనాతన ధర్మంపై తాను చేసిన వ్యాఖ్యలపై రాద్ధాంతం చేస్తోందని అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ తొమ్మిదేండ్లుగా చేసిందేమీ లేదు. కరెన్సీ నోట్ల ఉపసంహరణ, గుడిసెలు కనిపించకుండా గోడలు కట్టడం, నూతన పార్లమెంట్ భవనం నిర్మించడం, దేశం పేరు మార్పుపై హంగామా చేయడం మినహా మోదీ ప్రజల కోసం చేసిందేమీ లేదని ఉదయనిధి స్టాలిన్ దుయ్యబట్టారు.

# కోవింద్‌ను కలిసిన అమిత్‌షా

**-జమిలి ఎన్నికల అంశంపై చర్చ!**

**-పాల్గొన్న కేంద్ర న్యాయశాఖ మంత్రి మేఘ్వాల్**



**టి మీడియా, సెప్టెంబర్ 7,న్యూఢిల్లీ:** జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ అధ్యక్షుడైన మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ బుధవారం కలిసారు. దాదాపు గంట పాటు వీరి మధ్య భేటీ జరిగింది. అయితే ఈ సమావేశంలో ఏం చర్చించారనే దానిపై మాత్రం ఎటువంటి అధికారిక ప్రకటన రాలేదు. కమిటీ ఏర్పాటు తర్వాత ఇద్దరు మంత్రులు మర్యాదపూర్వకంగా కోవింద్‌ను కలిసినట్టు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.అయితే కమిటీ అధికారిక మొదటి సమావేశం వచ్చే వారం ఉండే అవకాశం ఉన్నదని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఏకకాలంలో లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలపై పరిశీలన చేసి సిఫార్సులు చేసేందుకు మోదీ సర్కార్ కోవింద్ నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ కమిటీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సభ్యుడిగా, న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ప్రత్యేక ఆహ్వానితుడిగా ఉన్నారు.

# ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**టి మీడియా, సెప్టెంబర్ 7, హుజూర్ నగర్ :** హుజూర్ నగర్:లోని భవిత టాలెంట్ స్కూల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ చీకూరి రాజేష్ మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యతోపాటు ఆటపాటల లోను కల్చరల్ ప్రోగ్రామ్ నిర్వహించడం ద్వారా మానసిక ప్రశాంతత శారీరకద్రత్వం మన సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన కల్పించే విధంగా వేడుకలను నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. చిన్నారులు కృష్ణుల, గోపికల వేషధారణలో వచ్చి అందరిని ఆకట్టుకున్నారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## ఖిల్లా ఘనపురం లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి



**టీ మీడియా, సెప్టెంబర్ 7, ఖిల్లా ఘనపురం:** ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని ఘనంగా శ్రీకృష్ణ జన్మఅష్టమి సందర్భంగా గోపాల స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలతో ఏర్పాటుచేసిన ఉట్లా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు శంకుస్థాపన

**- మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



టీ మీడియా సెప్టెంబర్ 7, పెద్దమందడి : పెద్దమందడి మండలం జంగమయ్యపల్లి గ్రామంలో, డబల్ బెడ్ బెడ్ రూ%శీ% ఇండ్లకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. దాదాపుగా అంచనా విలువ ఒక 151 కోట్లతో డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు భూమి పూజ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు అధ్యక్షులు పి.జగదీశ్వర్ రెడ్డి, పెద్దమందడి మండల జెడ్పిటిసి కె.రఘుపతి రెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షులు రాజ ప్రకాష్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సతీష్, ఎక్స్ ఎంపీపీ మన్యపు రెడ్డి, మాజీ సింగిల్ బెడ్ డైరెక్టర్ విట్ట శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగినది.

## పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం రిజర్వాయర్ సందర్శన



**టీ మీడియా, సెప్టెంబర్ 7, వనపర్తి బ్యూరో :** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సౌజన్యంతో వనపర్తి ఆవోప ఆర్యవైశ్య ఉద్యోగుల సంఘం బాలాజీ వాకింగ్ గ్రూప్ వనపర్తి మున్సిపల్ కార్యాలయ ఉద్యోగ సిబ్బంది ఏదుల రిజర్వాయర్ సందర్శన ఆసియాలోనే అతిపెద్ద145 మెగావాట్ల సామర్థ్యం గల మోటార్లతో కృష్ణా జలాలు ఎత్తి పోతల పథకం ద్వారా 12 లక్షల ఎకరాలకు నీరున అందించే అతి పెద్ద రిజర్వాయర్ ప్రక్రియని చూడటానికి కళ్ళు సరిపోవటం లేదని వచ్చిన వారందరూ ఆశ్చర్యపోయి ముఖ్యమంత్రి కేసీఆర్ ని, మంత్రి నీళ్ల నిరంజన్ రెడ్డి ని జన్మ జన్మాన ఈ ప్రాంతం రైతులు ప్రజలు రుణపడి ఉంటారని అతి తక్కువ సమయంలోనే ఇంత పెద్ద ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కావస్తుందని ఎంత కృషి చేశారని ఆశ్చర్యపోయారు. ఖచ్చితంగా కేసీఆర్, నిరంజన్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీకి మేము మద్దతుగా నిలుస్తామని వచ్చిన వారందరూ తెలియజేశారు. ఈ సందర్భంలో మంత్రి సతీమణి వాసంతి వారితో కలిసి భోజనం చేసి ప్రాజెక్టు వివరాలని ఇంజనీర్ల ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్చార్జి అరుణ్ ప్రకాష్, బలిజపల్లి గ్రామ సర్పంచ్ శుశాంతి, బీఆర్ఎస్ నాయకులు ఉంగ్ల%శీ% తిరుమల్, ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆవోప అధ్యక్షులు శ్రీనివాసులు, కటకం శ్రీధర్, రాజు, నూకల వెంకటేష్, ప్రసాద్, శ్రీనివాసులు, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణా జన్మాష్టమి వేడుకలు



**టీ మీడియా, సెప్టెంబర్ 7, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణం లోని స్థానిక జంగిడిపురం కాలనీలో గల స్కోఫిల్డ్ స్కూల్ లోని శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు శ్రీ కృష్ణుడు గోపికల వేషధారణ వేసి ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ప్రధాన ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థి విద్యార్థులకు శ్రీ కృష్ణ గోపికలు వేషం వేస్తూ ఉట్టి కుట్టే కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరం సాంస్కృతి సాంప్రదాయాలకు కాపాడుకోవడం మన సంప్రదాయం.అంతే కాకుండా చిన్న నాటి నుండే పిల్లను దేశం పట్ల , మన సంస్కృతి సాంప్రదాయాలు పట్ల తల్లిదండ్రుల పట్ల గౌరవ విలువలు నేర్పాలి అందులో మొదటి దశ పాఠశాలలే మూలం కావున ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమానికి సహకరించిన తల్లిదండ్రులకి స్కూల్ యాజమాన్యానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామ్, పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రులు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సుధీర్ పోరాటం స్పందించిన అధికారులు



**టీ మీడియా, సెప్టెంబర్ 7, నడిగూడెం :** మండల కేంద్రంలో స్థానిక ఎస్బిహెచ్ బ్యాంక్ ఎదురుగా మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీతో గత నెల రోజులుగా రోడ్డుపైకి నీరు చేరి ప్రజలకు వాహనదారుల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న తరుణంలో గ్రామానికి చెందిన యువకుడు వేపూరి సుధీర్ నిరసన వ్యక్తం చేసి సమస్యను అధికారుల దృష్టికి తీసుకపోవటంతో స్పందించిన మిషన్ భగీరథ అధికారులు స్పందించి పైపు లీకేజీ కాకుండా గురువారం మరమతులు చేశారు.సమస్య పరిష్కారం కావడంతో గ్రామస్తులు పోరాడిన సుధీర్ కు స్పందించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## యాదవ సంఘ భవనంలో కృష్ణాష్టమి వేడుకలు




**టీ మీడియా, సెప్టెంబర్ 7, వనపర్తి బ్యూరో :** శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా వనపర్తి పట్టణంలోని జంగిడిపురం లోని యాదవ సంఘం భవన్ లో యాదవ సంఘం వారు ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న వనపర్తి నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త శ్రీ వంగూరు ప్రమోద్ రెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ గట్టు యాదవ్, కౌన్సిలర్ నాగన్న యాదవ్, కృష్ణ, ఎల్ఐసి కృష్ణ, గంధం శరవంద, యాదవ సంఘం పెద్దలు వనపర్తి పట్టణ యువజన విభాగం నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న డి. నారాయణ



**టీ మీడియా, సెప్టెంబర్ 7, వనపర్తి బ్యూరో :** బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థుల స్క్రీనింగ్ కమిటీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ మాగం రంగారెడ్డి,సభ్యులు దాసరి మల్లేశం కి వనపర్తి నియోజకవర్గం అభ్యర్థిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దుప్పల్లి నారాయణ దరఖాస్తు సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డి నారాయణ మాట్లాడుతూ.. వనపర్తి పట్టణంలో 1992 సంరం నుండి 31 యేళ్లుగా బీజేపీ పార్టీ విస్తరణకై అహర్నిశలు క్షమించాను పార్టీ నన్ను గుర్తించి నాకు ఎమ్మెల్యే టికెట్ ఇస్తే బీసీల ఓట్లను చైతన్యం చేసి కచ్చితంగా విజయం చేకూరుస్తానని ఆయన చెప్పడం జరిగిందిలిఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇంచార్జ్ పెద్దిరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేష్ నాయుడు, బి ఎం ఎస్ ఆటో యూనియన్ అధ్యక్షుడు దుప్పల్లి బాలరాజ్ పాల్గొన్నారు.

## ఘనంగా గోకులాష్టమి వేడుకలు



**టీ మీడియా, సెప్టెంబర్ 7, రేవల్లి,** మండలంలోని తలుపునూరు గ్రామంలో గోకులాష్టమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయం దగ్గర ఆలయ అధ్యక్షులు పి కృష్ణయ్య ఆధ్వర్యంలో ఆలయ పూజారి విక్రమ్ పూజలు చేసి ఏర్పాటుచేసిన ఉట్టి కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పెద్ద కురుమతి రెడ్డి శేఖర్ రెడ్డి నరసింహ కృష్ణయ్య బాలస్వామి పాండు యాదవ్ సురేష్ యాదవ్ నందు భాస్కర్ ఆంజనేయులు సైదులు భీముడు సురేష్ రవి గ్రామ ప్రజలు పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం




**టీ మీడియా, సెప్టెంబర్ 7, గోదావరిఖని :** ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గురువారం రామగుండం నియోజకవర్గం అంతర్గం మండలంలో ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో తెలంగాణ ముదిరాజ్ సంఘం జాయింట్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉస్తేం శ్రీనివాస్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం ముదిరాజ్, ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు పిడుగు కృష్ణ ముదిరాజ్, మాట్లాడుతూ..బిఆర్ఎస్ పార్టీ నాయకుల దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ముదిరాజ్ సంఘం ప్రజా సమస్యలపై ప్రశ్నించినందుకు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ముఖ్య అనుచరులు కరివేద శ్రీనివాస్ రెడ్డి మెరుగు గురువయ్యాల గౌడులు,పల్లె శ్రీనివాస్ ముదిరాజ్ పై దాడి చేయడం జరిగింది.పల్లె శ్రీనివాస్ ముదిరాజ్ పెద్దపల్లి జిల్లా అంతర్గా%శీ% మండలం పెద్దంపేట గ్రామంలో గ్రామ సభ జరుగుతుందని డప్పు చాటింపు ద్వారా తెలుసుకున్న పల్లె శ్రీనివాస్ ముదిరాజ్ పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుపోవాలనే ఆలోచనతో గ్రామ సభకు హాజరవ్వడం జరిగింది.గ్రామ సభ జరుగుతున్న సందర్భంలో గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుపోతున్న సందర్భంలో అధికార పార్టీ నాయకులు రామగుండం ఎమ్మెల్యే కోరికంటి చెందరికి అత్యంత సన్నిహితులు అయినటువంటి శ్రీనివాస్ రెడ్డి,సర్పంచ్ భర్త మెరుగు గురువయ్యా గౌడులు ఇద్దరు ఒక్కసారిగా బూతులు తిడుతూ పిడి గుద్దులు గుద్దుతూ పల్లె శ్రీనివాస్ ముదిరాజును కింద పడేసి తన్ని పెదవి పగలగొట్టి విచక్షణ రహితంగా కొట్టడమే కాకుండా మేము అధికార పార్టీ నాయకులం మమ్మల్ని నువ్వు ఏం పీకుతావ్ రా ఎప్పటికీ సమాచార హక్కు చట్టంతో అనేక సమస్యలను అడుగుతున్నావు ప్రశ్నించడానికి నువ్వు ఎవడు మా వెనకాల ఎంఎల్ఏ చందర్ ఉన్నారు.రా నీ వెనకాల ఎవడున్నాడు.రా అంటూ మేము అధికార పార్టీ నాయకులం మేము ఏదైనా చేయగలుగుతాం నువ్వేం చేస్తావురా అంటూ ముదిరాజ్ బిడ్డ అయిన పల్లె శ్రీనివాస్ సమస్యలపై నిలదీసి అడిగినందుకు చంపుతానని బెదిరించి దాడి చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకుల పై కేసులు పెట్టి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## నిన్ను మరువము నీ వెంటే మేము

**-నల్లకు తోడుగా ప్రజలు ప్రజా సంఘాలు**



**టీ మీడియా, సెప్టెంబర్ 7, ఓదెల :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం శానగొండ (గొల్లపల్లి) గ్రామ ప్రజలు ఇటీవల బి ర్ స్ పార్టీ టికెట్ వ్యవహారం లో అసంతృప్తి గా ఉన్న నల్ల మనోహర్ రెడ్డి ని గ్రామానికి స్వచ్చందంగా ఘన స్వాగతం తో ఆహ్వానించి రాబోయే ఎన్నికల్లో నల్ల మనోహర్ రెడ్డి బరిలో ఉండాలని తను ఏ పార్టీ నుండి పోటీ చేసిన తామంత నల్ల వెంటే ఉండి భారీ మెజారిటీ తో గెలిపించుకుంటామంటూ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నల్ల మనోహర్ మాట్లాడుతూ.. శానగొండ (గొల్లపల్లి )గ్రామ ప్రజల లో ఉన్న చైతన్యానికి తను సర్వదా రుణపడి ఉంటానని తప్పకుండ రాబోయే రోజుల్లో మీ అందరి సహాయ సహకారల తో ఎన్నికల బరిలో ఉంటానని మీకు ఎలాంటి కష్టం వచ్చిన ఆపద వచ్చిన చేదోడు వాదోడుగా ఉంటానని రాబోయే రోజుల్లో ప్రజలు మంచికి ఓటు వేయాలని మీరు నాకు ఇచ్చే స్ఫూర్తి, భరోసా వృధా కాకుండా ఒక మంచి వ్యవహార శైలి తో 24 గంటలు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ముందుకు పోతానని అలాగే మిగితా నాయకులు ఒక ఎన్నికల సమయంలో మాత్రమే వాళ్ల స్వార్థ రాజకీయల కోసం ఓట్ల అడగడానికి మాత్రమే వస్తారని రాబోయే ఎన్నికల్లో మీరంతా కూడా మంచికి ఓటు వేసి వారందరికీ తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ 24 గంటలు నిత్యం ప్రజల లో ఉంటూ ప్రజా సేవ చేస్తూ ఆపద సమయంలో అన్ని విధాలుగా ఆదుకుంటున్న నల్ల మనోహర్ రెడ్డి కి మా సంపూర్ణ మద్దతు తెలుపుతూ మేమంతా తన వెంటే ఉండి తనని అత్యధిక మెజారిటీ తో గెలిపించుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్ కులాల రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై

**- బిఆర్ఎస్ అఖిలపక్షంతో ఢిల్లీకి తీసుకెళ్లాలి**




**టీ మీడియా, సెప్టెంబర్ 7, వనపర్తి బ్యూరో :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడిన నాటి నుండి తెలంగాణ ఉద్యమం ఆపదలో ఉన్న ప్రతి సందర్భంలోనూ ఎమ్మార్పీఎస్ కెసిఆర్ కు అండగా ఉంది . తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలోని సింగిల్ లార్జెస్ట్ క్యాస్ట్ గా మాదిగల జనాభా దాదాపు 13 శాతం కు పైగా ఉంది అయితే మాదిగల ఆకాంక్ష అయిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పట్ల గౌరవ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లి ఎస్సీ వర్గీకరణ సాధిస్తామని అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చారు. అయితే ఐదు సంవత్సరాలు గడుస్తున్న ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ పై అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకునే విషయంలో కెసిఆర్ నిర్లక్ష్యంగానే ఉన్నారు. అయితే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై పార్లమెంటులో భారత రాష్ట్ర సమితి కి చెందిన పార్లమెంటు సభ్యులు పలుమార్లు ప్రశ్నించడం నిరసన తెలపడం అభినందనీయం భారత రాష్ట్ర సమితి పార్లమెంట్ సభ్యులు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అంశంపై పార్లమెంటులో మాట్లాడుతున్న ప్రతి సందర్భంలో వారి చిత్తశుద్ధిని గౌరవిస్తున్నాం. అయితే ముఖ్యమంత్రి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ విషయంలో చొరవ తీసుకునే విషయంలో ముందుకు రాకపోవడం మాకు విచారణ కలిగిస్తుంది. అయితే సెప్టెంబర్ 18 నుండి 22వ తేదీ వరకు అత్యవసర పార్లమెంటు సమావేశాలు జరగనున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కూడా అనేక బిల్లులను ఆమోదించుకొనే అవకాశాలు కనిపిస్తున్న తరుణంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ విషయంలో హామీని నిలుపుకొని చిత్తశుద్ధి ప్రదర్శించాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన బాధ్యతను భారత రాష్ట్ర సమితి, భారత రాష్ట్ర సమితి ఎంపీలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గంధం గట్టయ్య మాదిగ రిటైర్డ్ పోస్ట్ మాస్టర్, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త వనపర్తి జిల్లా కొమ్ము చెన్న కేశవులు మహాజన్, ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ మీసాల నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ దేవని రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ మొలకలపల్లి పరశురాముడు మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ శ్రీను మాదిగ,ఎమ్మార్పీఎస్ నాయకులుమచ్చ భరత్ కుమార్ ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### పేదల పక్షపాతి సిఎం కేసిఆర్

## పేదల సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**



**టీ మీడియా, సెప్టెంబర్ 7, నడిగూడెం :** నిరు పేదల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని కోదాడ అభివృద్ధి ప్రదాత, శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం పేదలకు శాశ్వత ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కేశవపురం, కరివిరాల గ్రామాలకు చెందిన 46 లబ్ధిదారులకు కరివిరాల రైతు వేదిక నందు ప్రభుత్వ స్థలాల్లో పేదలకు శాశ్వత ఇళ్ల పట్టాలను పంపిణి చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ.. మునుపెన్నడూ లేనివిధంగా తెలంగాణ ప్రభుత్వం వచ్చాక సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేదకు అందించామని ఆయన అన్నారు. గూడు లేని వారు ఎన్నోఏండ్ల నుండి అభద్రతా భావంతో ఉంటున్నా ప్రజల కల ఈ రోజు నెరవేరిందన్నారు. మీ కల ను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ గారిదే అన్నారు. ఇక్కడ నివసిస్తున్న పేదలకు ఇండ్ల పట్టాలు మంజూరు చేసే అవకాశం తనకు కలగడం సంతోషంగా ఉందన్నారు. పేదవాళ్లు ఎన్నో ఏళ్లుగా ఏ హక్కు లేకుండా జీవించడం వల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలుసుకున్న ముఖ్యమంత్రి ఇళ్ళ పట్టాలను శ్రీకారం చూట్టారని తెలిపారు. అందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. పేదలకు సొంత నివాసాల పేరు తో ఇళ్ళు నిర్మించి, వారి పై బ్యాంకు ల్లో అప్పులు మోపిన చరిత్ర గత పాలకులది అయితే, 4000 కోట్లు మాఫీ చేసి రుణ విముక్తులను చేసిన ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వం లోని బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాలకు మహిళలు, పేదలే కేంద్రబిందువు అన్నారు. మహిళలు, పేదలు బాగుంటేనే తెలంగాణ సార్థకమైనట్లు అని నమ్మే నాయకుడు కేసీఆర్ అన్నారు.ఇళ్ళ పట్టాలు అందుకున్న ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరి ఆశీర్వాదం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి సూర్యనారాయణ, ఎంపీపీ యాతకుల జ్యోతి మధుబాబు, పిఎసిఎస్ చైర్మన్లు గోసుల రాజేష్, పుట్టా రమేష్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ చెక్ అందజేత



**టీ మీడియా, సెప్టెంబర్ 7, నడిగూడెం :** శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారి ఎర్లీ క్లైమ్ చెక్ ను బ్రాంచ్ మేనేజర్ నోసిన కిరణ్ అందజేశారు. గురువారం బ్రాంచ్ కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో మృతుడి కుమారుడికి ఇన్సూరెన్స్ క్లెయిమ్ చెక్ ను అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. సూర్యాపేట జిల్లా కోదాడ మండలం చిమిర్యాల గ్రామానికి చెందిన కొండ పుల్లమ్మ 43 ఆరు నెలల క్రితం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో 21,810, రూపాయల పాలసీ తీసుకోవడం జరిగిందని సదర వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో చనిపోవడం జరిగిందని మృతురాలకి ఇన్సూరెన్స్ ద్వారా క్లైమ్ అయినా 4,03750 రూపాయలను చెక్కు రూపంలో నామిని కొండ సూర్యానికి అందించారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ 50 సంవత్సరాలు నమ్మకంతో ముందుకు సాగుతుందని వీటిలో అనేక రకాల పాలసీలు ఉన్నాయని ముఖ్యంగా పిక్స్ డిపాజిట్ ఎఫ్ డి హెల్త్ ఇన్సూరెన్స్ లైఫ్ ఇన్సూరెన్స్, ఎన్నో అవకాశాలు ఉన్నాయని ప్రజలు పాలసీ తీసుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ కట్ల దుర్గారావు, శీను, నాగరాజు,సిట రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిర్‌పోర్టులో 206 గ్రాముల బంగారం సీజ్



**టీ మీడియా, సెప్టెంబర్ 7, హైదరాబాద్ :** శంషాబాద్ ఎయిర్‌పోర్టులో బంగారం పట్టుబడింది. దుబాయి నుంచి ఎమిరేట్స్ విమానంలో హైదరాబాద్ చేరుకున్న ఓ ప్రయాణికుడిని కస్టమ్స్ అధికారులు తనిఖీ చేశారు. అతని వద్ద 206 గ్రాముల బంగారాన్ని గుర్తించి సీజ్ చేశారుఈ బంగారాన్ని దుబాయి నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా తరలించినట్లు అధికారులు నిర్ధారించారు. బంగారాన్ని పాప్‌కార్న్ తయారు చేసే యంత్రంలో దాచి తెచ్చాడు ప్రయాణికుడు. పట్టుబడ్డ బంగారం విలువ రూ. 12.57 లక్షల విలువ చేస్తుందని అధికారులు తెలిపారు. ప్రయాణికుడిని శంషాబాద్ పోలీసులకు అప్పగించగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పాతకోట ఆలయంలో: పూజలు నిర్వహించిన మంత్రి



**టీ మీడియా, సెప్టెంబర్ 7, వనపర్తి బ్యూరో :** కృష్ణాష్టమి సంధర్భంగా వనపర్తి పాతకోట ఆలయంలో పూజలు నిర్వహించి, పాలిటెక్నిక్ కళాశాల వద్ద ఊరేగింపులో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి , పాల్గొన్న మార్కెట్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, మున్సిపాలిటీ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## వనపర్తి పట్టణంలో కాంగ్రెస్ భారీ ర్యాలీ

**టీ మీడియా, సెప్టెంబర్ 7, వనపర్తి బ్యూరో :** కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని పట్టణ పుర వీధుల్లో కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి చిన్నారెడ్డి, నియోజకవర్గ నాయకులు ఎంపీపీ మెగా రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు చిన్నారెడ్డి, మెగా రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రకు శ్రీకారం చుట్టి సెప్టెంబర్ 7న ఏడాది పూర్తి అవుతోందని కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్ గాంధీ 4 వేల కిలోమీటర్లకు పైగా పాదయాత్ర చేస్తూ జనంతో మమేక మయ్యారన్నారు. జోడో యాత్ర తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ భారత్ జోడో యాత్ర 2పై అప్ డేట్ ఇచ్చిందన్నారు. త్వరలోనే రెండో దఫా యాత్రను రాహుల్ గాంధీ చేపట్టనున్నారని తెలిపారు.

## ఏడాది పూర్తయిన భారత్ జోడోయాత్ర

**- యూత్ కాంగ్రెస్ మండల్ అధ్యక్షులు**

**- మున్నూరు జయకర్**




టీ మీడియా, సెప్టెంబర్ 7, వనపర్తి బ్యూరో : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టి గురువారం ఏడాది పూర్తి అయినా సందర్భంగా ఏఐసీసీ అదేశలు మేరకు సంఘిభావంగా ఘనపూర్ మండల్ కేంద్రంలో పాదయాత్ర చేసిన మండల్ కాంగ్రెస్ నాయకులు కార్యక్రమంలో మండల్ అధ్యక్షులు విజయ్ కుమార్, గంజాయి రమేష్, యూత్ కాంగ్రెస్ మండల్ అధ్యక్షులు మున్నూరు జయకర్, నాయకులు కృష్ణయ్య, దేవన్న, అజీజ్, యాదయ్య, దుర్గ,చిన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం

**- ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక**



**టీ మీడియా, సెప్టెంబర్ 7, గోదావరిఖని :** పెద్దపెల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించుకోవడం జరిగింది. ఈ ముఖ్య కార్యకర్తల సమావేశానికి కౌటం సతీష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా సహాయ కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా సహాయ కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని పూర్తిగా విస్మరిస్తున్నాయని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా చోద్యం చూస్తుందని ఆయన అన్నారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని, ఫీజు రియంబర్స్మెంట్ ని వెంటనే విడుదల చేయాలని,సంక్షేమ హాస్టల్స్ లో పక్క భవనాలు ఏర్పాటు చేయాలని,ప్రభుత్వ పాఠశాలల మూసివేతను మానుకోవాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ ,అధ్యాపక పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ఎన్నో పోరాటాలు చేస్తున్నప్పటికీ ని తెలంగాణ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించేంతవరకు ఏఐఎస్ఎఫ్ గా పోరాడుతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం అంతర్గం మండలంలో ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు గా జక్కుల నరసింహ, ఉపాధ్యక్షులు రావుల శివాజీ, కార్యదర్శి: కౌటం సాయి, సహాయ కార్యదర్శి గాదం కుమార్, కోశాధికారి కౌటం సిద్దు కార్యవర్గ సభ్యులు రెబ్బ రక్షిత్,శోకాల సాయి, రెబ్బ వినయ్,అల్లం శ్రావణ్,రెడ్డిమల్ల మల్లికార్జున్,లను ఎన్నుకున్నారు.

## పరాయి పాలన ఒక శాపం..

**-స్వపరిపాలన ఒక వరం -మంత్రి నిరంజన్ రెడ్డి**



**టీ మీడియా, సెప్టెంబర్ 7,మహబూబ్‌నగర్ :** పాలమూరు %--% రంగారెడ్డి ఎత్తిపోతల ప్రారంభంతో పాలమూరు జిల్లా ప్రజల చిరకాల వాంఛ నెరవేరబోతుందని, ఈ ప్రాంతమంతా సస్యశ్యామలం కాబోతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. పరాయి పాలన పాలమూరు ప్రజలకు ఒక శాపంగా మారితే.. స్వపరిపాలన ఇక్కడి ప్రజలకు ఒక వరంగా మారిందని ఆయన ట్వీట్ చేశారు. ఈ ప్రాంత నేతల బానిస మనస్తత్వం, వెన్నెముక లేని తనం పాలమూరు ప్రజలకు శాపంగా నిలిచిందన్నారు.ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం పాలమూరు %--% రంగారెడ్డి అని మంత్రి పేర్కొన్నారు. పాలమూరు ప్రాజెక్టు ముందుకు సాగకుండా ప్రతిపక్షాలు అనేక అవరోధాలు కల్పించారు. ప్రతిపక్షాలు ఇబ్బందులు సృష్టించినప్పటికీ, ముఖ్యమంత్రి కేసీఆర్ సరైన వ్యూహంతో రాజ్యాంగబద్ధంగా అనుమతులు సాధించారు. రూ. 25 వేల కోట్లతో ప్రాజెక్టు పూర్తి చేసుకుంటున్నామని చెప్పారు. ఉమ్మడి పాలమూరు, రంగారెడ్డి జిల్లాల్లో 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు అందనుంది. పాలమూరు %--% రంగారెడ్డి ప్రాజెక్టు వెట్‌రన్ ఈ నెల 16న సీఎం కేసీఆర్ ప్రారంభించనున్నారు. 70 ఏండ్ల గోసకు 10 ఏండ్ల పాలనతో పరిష్కారం లభించిందని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.